సూర్య
www.suryaa.com
రంగారెడ్డి - వికారాబాద్ మేడ్చల్
బుధవారం 27 మార్చి 2024
పేజీలు : 9

ప్రజాస్వామ్యంలో ఓటు ఎంతో విలువైనది

## ప్రతి ఒక్కరు ఓటు హక్కును వినియోగించుకోవాలి

- నేడు వికారాబాద్‌లో 5కే రన్ - జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి వెల్లడి




2 లో

పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం

# ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

- మెజారిటీ సాధించడం కోసం ప్రత్యేక దృష్టి పెట్టాలి - ముఖ్యమంత్రి సీఎం రేవంత్ రెడ్డి



తాండూరు,మేజర్ న్యూస్(మార్చి 06):పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం కాంగ్రెస్ పార్టీకి చెందిన ప్రతి ఒక్కరూ ప్రత్యేక శ్రద్ధ చూపుతూ ముందుకు సాగాలని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. హైదరాబాద్ నగరంలోని జూబ్లీహిల్స్ లో గల సీఎం క్యాంప్ కార్యాలయంలో మంగళవారం నాడు చేవెళ్ల పార్లమెంట్ నియోజకవర్గానికి సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.... రాష్ట్రంలోని అత్యధిక పార్లమెంట్ నియోజకవర్గ స్థానాలను కాంగ్రెస్ పార్టీ గెలువబోతుందని ఆయన వెల్లడించారు. చేవెళ్ల నియోజకవర్గంలో అత్యధిక మెజారిటీ సాధించాలని ఆయన పిలుపునిచ్చారు. అన్ని ప్రాంతాలలో కాంగ్రెస్ పార్టీ బలంగా ఉన్నదని,అందుకు తగ్గట్టుగా అత్యధిక మెజారిటీని సాధించాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో శాసనసభ స్పీకర్ ప్రసాద్ కుమార్,చేవెళ్ల ఎంపీ అభ్యర్థి రంజిత్ రెడ్డి,తాండూరు,పరిగి ఎమ్మెల్యే లు:మనోహర్ రెడ్డి,రామ్మోహన్ రెడ్డి తోపాటు పార్టీ నేతలు:నర్సింహారెడ్డి, లక్ష్మారెడ్డి, ఆయా నియోజకవర్గాలకు చెందిన నేతలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## పోస్టల్ బ్యాలెట్‌పై అవగాహన కలిగి ఉండాలి

- అధికారులను ఆదేశించిన కలెక్టర్ శశాంక



రంగారెడ్డి జిల్లా ప్రతినిధి, మేజర్‌న్యూస్ (మార్చి 26) : పోస్టల్ బ్యాలెట్ ప్రక్రియను అత్యంత పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ శశాంక సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్‌లో పార్లమెంటు ఎన్నికల నిర్వహణ ఏర్పాట్లలో భాగంగా పోలింగ్ సిబ్బందికి, అత్యవసర సేవల సిబ్బందికి పోస్టల్ బ్యాలెట్ ఇచ్చే ప్రక్రియ పకడ్బందీగా జరిగేందుకు పోస్టల్ బ్యాలెట్ నోడల్ అధికారులు, సిబ్బందికి జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ శశాంక అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... పోస్టల్ బ్యాలెట్ ఎవరికి వస్తుంది అనేది అధికారులకు స్పష్టమైన అవగాహన కలిగి ఉండాలని సూచించారు. పోస్టల్ బ్యాలెట్ విషయంలో ఎన్నికల రోజున విధులు నిర్వహించే పోలింగ్ సిబ్బందికి, ఈ ప్రక్రియలో పాల్గొనే పోలింగ్ సిబ్బందికి, పోలీస్ సిబ్బందికి, సర్వీస్ ఓటర్లకు ఫారం 12 అందించి దరఖాస్తు చేసుకున్న ఓటర్లకు ఓటర్ ఫెసిలిటేశన్ సెంటర్లో ఓటింగ్ వేసేవిధంగా ఏర్పాటు చేయాల్సి ఉంటుందన్నారు. ఫెసిలిటేశన్ సెంటర్లో పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు వేయడానికి వచ్చే ఇతర జిల్లా, ప్రాంత సిబ్బందికి ఒక రోజు స్పెషల్ క్యాజువల్ లీవ్ మంజురు చేయడం జరుగుతుందన్నారు. అవగాహన లేకపోవడం చేత పోస్టల్ బ్యాలెట్ లు కొన్ని చెల్లకుండ ఉంటున్నాయని ఈసారి ఒక్క ఓటు కూడా చెల్లని ఓటు పడకుండా పోస్టల్ బ్యాలెట్ ఓటర్లకు అవగాహన కల్పించాలని సూచించారు. ఓటర్లను గుర్తించడం వారికి ఫారం 12 అందించి జిల్లాలో అత్యధికంగా ఓటింగ్ శాతం పెంచాలని ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ ప్రతిమ సింగ్, డీఆర్ఓ సంగీతం పోస్టల్ బ్యాలెట్ నోడల్ అధికారి కృష్ణరెడ్డి, చేవెళ్ళ ఆర్డీఓ సాయిరాం, తహశీల్దార్లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మొదటి దశ రాండమైజేషన్ ప్రక్రియ పూర్తి

**మేడ్చల్ - మల్కాజిగిరి జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ గౌతం పోట్రూ**





మేడ్చల్ జిల్లా, ప్రతినిధి మేజర్ న్యూస్ (మార్చి 26)ః లోక్ సభ ఎన్నికల నేపథ్యంలో పోలింగ్ సిబ్బంది మొదటి దశ రాండమైజేషన్ ప్రక్రియ పూర్తి చేసినట్లు మేడ్చల్ - మల్కాజిగిరి జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ గౌతం పోట్రూ తెలిపారు. జిల్లా కలెక్టరేట్లో ఎన్ ఐ సి, వి సి హాల్ లో మంగళ వారం జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి తో కలిసి జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఎన్నికల సంఘం నిబంధనలను అనుసరిస్తూ ర్యాండమైజెషన్ ప్రక్రియ నిర్వహించి పూర్తి చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... జిల్లాలోని పోలింగ్ కేంద్రాలలో ఎన్నికల విధులు నిర్వర్తించే ప్రిసైడింగ్, సహాయ ప్రిసైడింగ్ అధికారులను, 2,425 పోలింగ్ కేంద్రాలకు సంబంధించి మొత్తం 13,226 మందిని మొదటి విడత ర్యాండమైజేషన్ ద్వారా పోలింగ్ సిబ్బందిని కేటాయించడం జరిగిందని అన్నారు. అందులో ప్రిసైడింగ్ అధికారులు, సహాయ ప్రిసైడింగ్ అధికారులు, ఇతర పోలింగ్ అధికారులున్నారు. ర్యాండమైజేషన్ ద్వారా నియమించిన వారికి శిక్షణా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారిణి హరిప్రియ, జిల్లా విద్యాశాఖ అధికారిణి విజయ కుమారి, ఎన్నికల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నీటి ఎద్దడి లేకుండా చూడాలి

- అధికారులకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి ఆదేశం



రంగారెడ్డి జిల్లా ప్రతినిధి, మేజర్‌న్యూస్ (మార్చి 26) : గ్రామాలు, పట్టణాల్లో ప్రజలకు త్రాగునీటి ఎద్దడి లేకుండా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ శశాంక అధికారులను ఆదేశించారు. అదే విధంగా రాబోయో రోజుల్లో దాన్యం సేకరించేందుకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ముందుగానే ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి అధికారులను ఆదేశించారు. మంగళవారం నాడు హైద్రాబాద్ నుండి అన్ని జిల్లాల కలెక్టర్లతో ఆమె వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. గ్రామాలు, పట్టణాల్లో త్రాగునీటి సరఫరా, ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాటు, సిఎంఆర్ లక్ష్యాలపై ఆమె మాట్లాడారు. ఈ వీడి యో కాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్ శంశాంక, అదనపు కలెక్టర్లు ప్రతిమా సింగ్, భూపాల్ రెడ్డి, సంబంధిత అధికారులు పాల్గొన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ అనంతరం సంబంధిత అధికారులతో కలెక్టర్ సమిక్ష సమావేశం నిర్వహించి జిల్లాలోని 16 పురపాలక సంఘాలు, (558) గ్రామ పంచాయితీల్లో త్రాగు నీటి ఎద్దడి నివారణకు ప్రత్యేక కార్యచరణ ప్రకారము చర్యలు తీసుకోవాలన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు కోసం వెంటనే చర్యలు తీసుకోవాలని, జిల్లాలో 40వేల మెట్రీక్ టన్నుల ధాన్యం వస్తుందని, ధాన్యం కొనుగోలుకై ఐకెపి ఆధ్వర్యంలో (3), పిఎసీఎస్ ఆధ్వర్యంలో (27), డిసిఎంసి ఆధ్వర్యంలో (9) కలిపి మొత్తం (39) కేంద్రాలు ఏర్పాటు చేయడం జరుగుతుందని అన్నారు. అట్టి కేంద్రాలలో అన్ని సౌకర్యాలు ప్యాడి క్లీనర్, టార్పలిన్స్, గన్నిస్ అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని, కస్టం మిల్లింగ్ రైస్ (సిఎంఆర్) లక్ష్యాలను వెంటనే పూర్తి చేయాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి (డిఎస్ఓ) మనోహర్ రాథోడ్, డిసిఎస్ఓ విజయలక్ష్మి, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పోలింగ్ సిబ్బంది ఫస్ట్ ర్యాండమైజేషన్ ప్రక్రియ పూర్తి



రంగారెడ్డి జిల్లా ప్రతినిధి, మేజర్‌న్యూస్ (మార్చి 26) : పార్లమెంటు ఎన్నికల నిర్వహణ ఏర్పాట్లలో భాగంగా మంగళవారం నాడు పోలింగ్ సిబ్బంది మొదటి ర్యాండమైజేషన్ ప్రక్రియను పూర్తి చేశారు. జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ శశాంక నేతృత్వంలో కలెక్టరేట్‌లోని ఎన్ఐసి హాల్‌లో ఎన్నికల సంఘం నిబంధనలను అనుసరిస్తూ ఈ ప్రక్రియ నిర్వహించారు. జిల్లాలోని ఎనిమిది అసెంబ్లీ నియోజక వర్గాల పరిధిలోని పోలింగ్ కేంద్రాలలో ఎన్నికల విధులు నిర్వర్తించే ప్రిసైడింగ్ అధికారులు (పీ.ఓ), సహాయ ప్రిసైడింగ్ అధికారుల (ఏ.పీ.ఓ)ను, ఇతర పోలింగ్ అధికారుల (ఓ.పీ.ఓ)ను ర్యాండమైజెషన్ ద్వారా కేటాయించారు. రిజర్వ్ చేసిన సిబ్బందిని కలుపుకుని జిల్లా పరిధిలోని ఎనిమిది సెగ్మెంట్లకు మొత్తం 16536 మంది పోలింగ్ సిబ్బందిని నియమిస్తూ ర్యాండమైజేషన్ జరిపారు. వీరిలో పీ.ఓలు 4076 మంది ఉండగా, ఏ.పీ.ఓలు 3968, ఓ.పీ.ఓలు 7952 మంది, మైక్రో అబ్జర్వరస్ 540 మంది ఉన్నారు. పోలింగ్ సిబ్బందికి ఎంపిక చేసిన వివిధ కేంద్రాలలో మాస్టర్ ట్రైనర్స్ ద్వారా పోలింగ్ నిర్వహణపై శిక్షణ తరగతులు నిర్వహించడం జరుగుతుందని కలెక్టర్ శశాంక తెలిపారు. దీనిని దృష్టిలో పెట్టుకొని పోలింగ్ విధుల కోసం నియమించబడిన సిబ్బందికి తక్షణమే ఉత్తర్వులతో పాటు ఫామ్-12ను కూడా అందజేయాలని అధికారులను ఆదేశించారు. ఏప్రిల్ 1, 2వ తేదీల్లో పీ.ఓ.లకు, ఏ.పీ.ఓ.లకు పోలింగ్ నిర్వహణపై శిక్షణ ఇవ్వడం జరుగుతుందని అన్నారు. ఎంపిక చేసిన వివిధ కేంద్రాలలోని ఒక్క రూమ్‌లో 50 మంది మాత్రమే ఉండాలని, ప్రొజెక్టర్, ఈవీఎంలు తప్పని సరిగా ఉండాలని సూచించారు. ఈ ర్యాండమైజేషన్ ప్రక్రియలో అదనపు కలెక్టర్ ప్రతిమ సింగ్, డీఆర్ఓ సంగీత, జెడ్పీ సీఈఓ కృష్ణరెడ్డి, ఎన్ఐసి అధికారి స్వర్ణలత, మ్యాన్ పవర్ మ్యానేజ్మెంట్ నోడల్ అధికారి శ్రీలక్ష్మి, ఎన్నికల విభాగం అధికారి సైదులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## పూలే అంబేద్కర్ జాతర కరపత్రం విడుదల



షాద్‌నగర్, మేజర్ న్యూస్ (మార్చి 26) : షాద్‌నగర్ పట్టణంలోని బ్లాక్ ఆఫీస్ ఆవరణలో పూలే అంబేద్కర్ 4వ జాతర కరపత్రాన్ని అంబేద్కర్ జాతర కమిటీ జిల్లా ఉపాధ్యక్షులు సింగపాగ జంగయ్య ఆధ్వర్యంలో విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అంబేద్కర్ కళాభవన్‌లో మే 27న 4వ జాతర పెద్ద ఎత్తున నిర్వహిస్తున్నామన్నారు. అంబేద్కర్ జాతరను ప్రొఫెసర్లు, జానపద కళాకారులు, మేధావులు, విద్యావంతులు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మహబూబ్‌నగర్ పూలే అంబేద్కర్ జాతర కమిటీ పాలమూరు జిల్లా అధ్యక్షులు సిరసనోళ్ల బాల్‌రాజ్, ఆంగోతు సూర్యనాయక్, కర్రె కృష్ణయ్య, వెంకటయ్య, రాజునాయక్, శ్రీను, ప్రకాష్, తదితరులు పాల్గొన్నారు.

## పార్లమెంట్ ఎన్నిల్లో ప్రతి ఒక్కరు సైనికుడిలా పనిచేయాలి

**- సీఎం అనుముల రేవంత్‌రెడ్డి - సీఎం కలిసిన కందుకూరు కాంగ్రెస్ నాయకులు**



కందుకూరు, మేజర్‌న్యూస్ ( మార్చి 26): లోక్‌సభ ఎన్నికల్లో ప్రతి నాయకుడు, కార్యకర్త సైనికుడిలా పనిచేయాలని సీఎం అనుములు రేవంత్‌రెడ్డి సూచించారు. మంగళవారం చేవేళ్ళ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ముఖ్యనాయకులు ఆత్మీయ సమావేశంలో కందుకూరు మండల కోఆర్డినేటర్ ఎండి అప్జల్ బేగ్ ఆధ్వర్యంలో నాయకులు మద్యాద పూర్వకంగా కలిశారు. ప్రతి పోలింగ్ బూత్‌లో సమన్వయ కమిటీలతో ప్రతి ఇంటింటికి తిరిగి ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరించి, లోక్ అభ్యర్థికి గెలుపు కృషి చేయాలని సీఎం వివరించినట్లు వారు తెలిపారు.సీఎంను కలిసిన వారిలో నాయకులు రాణాప్రతాప్‌రెడ్డి, సరికొండ జగన్, బుక్క పాండురంగారెడ్డి, ఆలేటి ప్రభాకర్, గణేష్ నాయక్ పాల్గొన్నారు.

## రంజీత్‌రెడ్డిని కలిసిన శంషాబాద్ కాంగ్రెస్ నాయకులు



శంషాబాద్, మేజర్‌న్యూస్ (మార్చ్ 26) : ముఖ్యమంత్రి కాంపు కార్యాలయంలో చేవెళ్ల పార్లమెంటు కాంగ్రేస్ అభ్యర్ధి రంజీత్ రెడ్డిని శంషాబాద్ మండల మున్సిపల్, బ్లాక్ కాంగ్రేస్ పార్టీ అధ్యక్షులు సంజయ్ యాదవ్ కలుసుకున్నారు. జిల్లా ముఖ్యనాయకులుతో కలిసి పరిచయం చేస్తూ చేవెళ్లలో అత్యధిక మెజార్టీతో సూచనలు చేశారు. క్షేత్ర స్థాయిలో కమిటీలు వేసి సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు చల్లా నర్సింహారెడ్డి, జ్ఞానేశ్వర్ ముదిరాజ్, కస్తూరి నరేందర్, రాష్ట్ర ఎస్సీసేల్ ఉపాధ్యక్షులు జల్‌పల్లి నరేందర్, శంషాబాద్ మున్సిపల్ అధ్యక్షులు సంజయ్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

## పదవున్నా లేకపోయినా... ప్రజల కోసమే పనిచేస్తా :లక్ష్మయ్య



శంషాబాద్, మేజర్‌న్యూస్ (మార్చ్ 26) : పదవున్నా లేక పోయినా నిరంతరం ప్రజల కోసమే పనిచేస్తానని పెద్ద గోల్కోండ గ్రామ మాజీ సర్పంచ్ కామోనీబాయి లక్ష్మయ్య అన్నారు. నిన్న తన గ్రామ నివాసియైన యాపచెట్టు యాదయ్య మరన వార్త తెలుకుని ఆయన ఇంటికి వెళ్లి ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించి ఆయన తల్లికి 5వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించి ఆకుటుంబానికి అధైర్య పడకుండా నేనున్నాని ఓదార్చి మాటిచ్చారు కామోనిబాయి లక్ష్మయ్య. ప్రజల కోసం నిరంతరం పదవితో సంబందం లేకుండ పనిచేస్తానని ఆయన అన్నారు.

## ఇంటి పన్నులు చెల్లించి... గ్రామాభివృద్ధికి సహకరించండి

**- ఇంటి పన్నులు చెల్లించనిచో... నోటీసులు తప్పనిసరి**

**- ఈనెల 30 వరకు ఇంటి పనులను తప్పకుండా చెల్లించాలి : సెక్రటరీ రాజేందర్ రెడ్డి**



యాచారం మేజర్ న్యూస్ ( మార్చి 26): మండల పరిధిలో చింతపట్లలో ఇంటింటికి వెళ్లి ఇంటి పన్నులను చెల్లించి గ్రామ అభివృాఎద్ధికి సహకరించాలని సెక్రటరీ రాజేందర్ రెడ్డి మంగళవారం గ్రామ ప్రజలను కోరారు. అనంతరం ఆయన వ నా ట్లా డ ు తూ నా .. గ్రామపంచాయతీ పన్నులు 100 శాతం వసూలు చేసేందుకు గ్రామ సిబ్బందితోపాటు సెక్రెటరీ కృాఎషి చేస్తున్నానని తెలిపారు. గ్రామ ప్రజలు ఇంటి పనులు చెల్లించడానికి ఎన్నిసార్లు విన్నవించిన కొందరు పన్నులు చెల్లించడం లేదని ఆయన విలేకరులతో మాట్లాడారు. గ్రామపంచాయతీ నిబంధనల మేరకు నల్ల బిల్లు. ఇంటి పన్నులు తప్పనిసరిగా చెల్లించాలన్నారు. దీంతో గ్రామాభివృాఎద్ధికి ఆటంకం ఏర్పడుతుందని తెలిపారు. ఈనెల 30 వరకు ఇంటి పనులు ఎవరైతే చెల్లించని వారు .. తప్పకుండా చెల్లించాలని గ్రామ ప్రజలకు సెక్రటరీ పిలువునిచ్చారు. ఈ కార్యక్రమంలో కారోబార్ ఎన్ ఆర్ కృాఎష్ణ. కాయితి బుచ్చిరెడ్డి. కందుకూరి దానయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఏప్రిల్ 1నుంచి కార్లు, టాక్సీలకు రాయితీ కట్

రంగారెడ్డి జిల్లా ప్రతినిధి, మేజర్‌న్యూస్ (మార్చి 26) : జిల్లా పరిశ్రమల కేంద్రం ద్వారా అమలు చేయబడుతున్న టీ-ప్రైడ్ పథకం క్రింద ప్రైవేట్ ట్రాన్స్ పోర్ట్ (కార్లు, టాక్సీలు) వాహనాలకు కల్పించే రాయితీ ఏప్రిల్ 1, 2024 నుండి ఉపసంహరించ బడుతుంది. జిల్లా పరిశ్రమల శాఖ సంచాలకుల ఆదేశాల మేరకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు సంబంధిత శాఖ అధికారులు ఒక ప్రకటనలో తెలిపారు. మిగిలిన రాయితీలు యధావిధిగా అమలులో ఉంటాయియని, నిలిపి వేయబడిన ప్రైవేట్ ట్రాన్స్ పోర్ట్ (కార్లు, టాక్సీలు) రాయితీని లబ్దిదారులు ఎస్సీ/ఎస్టీ కార్పొరేషన్ ద్వారా పొందవచ్చున అధికారులు తెలిపారు. ఈ మార్పును లబ్దిదారులు గమనించాలని వారు తెలియజేశారు.

## ప్రజాస్వామ్యంలో ఓటు ఎంతో విలువైనది

## ప్రతి ఒక్కరు ఓటు హక్కును వినియోగించుకోవాలి

వికారాబాద్ జిల్లా ప్రతినిధి,మేజర్‌న్యూస్(మార్చి26)ః ప్రజాస్వామ్యంలో ఓటు ఎంతో విలువైనదని ప్రతి ఒక్కరు ఓటు హక్కును వినియోగించుకోవాలని, అందరికి అవగాహనా కలిగే విధంగా స్వీప్ కార్యక్రమంలో భాగంగా 5కె రన్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి తెలిపారు.మంగళవారం ఆయన ఎన్ఐసి,విసి హాలు నందు సమావేశం ఏర్పాటు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు స్వీప్ కార్యక్రమంలో భాగంగా జిల్లాలో ఎన్నె పల్లి చౌరస్తా నుండి అలంపల్లి చౌరస్తా వరకు నేడు ఉదయం 6 గంటలకు 5కె రన్ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు ఏర్పాటు చేసిన 5కే రన్ లో పాల్గొనాలని, జిల్లాలో ప్రభుత్వ, ప్రైవేట్, మెడికల్, నర్సింగ్ కళాశాలల విద్యార్థులు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొనేలా చర్యలు తీసుకోవాలని, సంబంధిత అధికారులు ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు , ఉద్యోగులు, విద్యార్థిని, విద్యార్థులు , తదితరులు పాల్గొనేలా చూడాలనిసంబంధిత అధికారులకు ఆదేశించారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ లు రాహుల్ శర్మ, లింగ్యా నాయక్, ఆర్ డి ఓ తాండూర్ శ్రీనివాస రావు, మున్సిపల్ కమిషనర్ జాకీర్ అహ్మద్ , మైనార్టీ అధికారి సుధారాణి, డి వై ఎస్ ఓ హనుమంత రావు, అడిషనల్ డి అర డి ఏ సరోజ, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## కడ్తాల్‌లో డాక్టర్ మల్లు రవికి ఘన స్వాగతం



కడ్తాల్, మేజర్ న్యూస్ ( మార్చి 26): తెలంగాణ ప్రభుత్వ ఢిల్లీ అధికార్రపతినిధి, నాగర్ కర్నూల్ మాజీ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ మల్లు రవి కి మంగళవారం కడ్తాల్ లో కాంగ్రెస్ నాయకులు ఘనంగా స్వాగతం పలికారు. కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, అచ్చంపేట ఎమ్మెల్యే చిక్కుడు వంశీకృాఎష్ణలతో కలిసి హైద్రాబాద్ నుండి కడ్తాల్ మీదుగా వెళ్తున్న మల్లు రవిని టిపిసిసి సభ్యులు ఆయిల్ల శ్రీనివాస్ గౌడ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు యాట నర్సింహ్మా ముదిరాజ్, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు కేతావత్ హీరాసింగ్ నాయక్ తో పాటు కాంగ్రెస్ నాయకులు పెద్దసంఖ్యలో ఎదురేగి మల్లు రవి, ఎమ్మెల్యే లు కసిరెడ్డి నారాయణరెడ్డి, వంశీకృాఎష్ణలను పూలమాలలు, శాలువాలతో సత్కరించి స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు గుర్రం కేశవులు, భాస్కర్ రెడ్డి, బీక్యనాయక్, వెంకటేష్, బాల్ రాజ్, తులసీరాం నాయక్, మల్లయ్య తదితరులున్నారు.

# దేశం బాగుండాలి అంటే బిజెపి రావాలి

- బిజెపి చేవెళ్ల పార్లమెంటు అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి
- కుల్కచర్ల, చౌడపూర్ మండలాల కార్యవర్గ సమావేశం



సమావేశంలో మాట్లాడుతున్న కొండ విశ్వేశ్వర్ రెడ్డి.

కుల్కచర్ల రూరల్,మేజర్ న్యూస్ (మార్చి 26):దేశం బాగుండాలి అంటే కేంద్రంలో బిజెపి రావాలని చేవెళ్ల పార్లమెంట్ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి అన్నారు. మంగళవారం కుల్కచర్ల మండల కేంద్రంలోని విజయచంద్ర ఫంక్షన్ హాల్ లో చౌడాపూర్, కుల్కచర్ల మండలాల కార్యవర్గ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రతి కార్యకర్త సైనికుల పనిచేసి చేవెళ్ల పార్లమెంటు స్థానాన్ని ప్రధాని నరేంద్ర మోడీకి కానుకగా ఇవ్వాలన్నారు. దేశం సుభిక్షంగా ఉండాలంటే బీజేపీతో ఉన్న సాధ్యమవుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు మాధవ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే రత్నం, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ప్రహ్లాద్ రావు, కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు మారుతి కిరణ్, రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ ప్రభాకర్ రెడ్డి, అసెంబ్లీ ప్రబారి పోరెడ్డి నరసింహారెడ్డి, జిల్లా గిరిజన మోర్చా అధ్యక్షులు గోవింద నాయక్, జిల్లా మహిళా మోర్చా ప్రధాన కార్యదర్శి సౌమ్య రెడ్డి, యువ నాయకులు మిట్టా పరమేశ్వర్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి విజయభాస్కర్ రెడ్డి, ఉపాధ్యక్షులు వివేక్ రెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు మహిపాల్, కుల్కచర్ల చౌడపూర్ మండలాల అధ్యక్షులు సురేష్, బందయ్య, కుల్కచర్ల మాజీ సర్పంచ్ జానకిరామ్, అసెంబ్లీ కో కన్వీనర్ శంకర్, జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి గణపురం వెంకటయ్య, మరియు సీనియర్ నాయకులు, బూత్ అధ్యక్షులు, కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.



# క్షయ వ్యాధి నివారణ దినోత్సవం



కుల్కచర్ల రూరల్,మేజర్ న్యూస్ (మార్చి 26):క్షయ వ్యాధి నివారణకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని మండల వైద్య అధికారి మాధురి, కమ్యూనిటీ హెల్త్ అధికారి చంద్రప్రకాష్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో క్షయ వ్యాధి నివారణ దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... క్షయ వ్యాధి నిర్మలకు ప్రతి ఒక్కరు బాధ్యత వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది స్వరూపరాణి, సూపర్వైజర్స్ యాదమ్మ, విజయలక్ష్మి, ఏఎన్ఎం రత్నమ్మ, వెంకటమ్మ, జ్యోతి, జంగమ్మ, శ్రీలత, సుజాత,మంగమ్మ, భారతమ్మ, స్టాఫ్ నర్స్ ఫాతిమా, తదితరులు పాల్గొన్నారు.

# జగ్జీవన్ రామ్ జయంతికి సహకరించండి



కీసర,మేజర్ న్యూస్:స్వాతంత్ర్య సమర యోధుడు, సంఘ సంస్కర్త, రాజకీయ వేత్త, భారత ఉపప్రధాని, గ్రామీణ కార్మిక ఉద్యమాన్ని నిర్వహించిన బాబు జగ్జీవన్ రామ్ జయంతి సహకరించాలని చీర్యాల్ పంచాయతి కార్యదర్శికి కీసర మండల అంబేద్కర్ సంఘం వినతిపత్రం అందజేశారు. డా.బాబు జగ్జీవన్ రామ్ జయంతికి ప్రతి యేడులాగే గ్రామపంచాయతీ తరపున అధికారికంగా నిర్వహించాలని చీర్యాల గ్రామ పంచాయితీ సెక్రటరీ నారాయణని కోరారు. ఈ కార్యక్రమంలో కీసర మండల అంబేద్కర్ సంఘం అధ్యక్షుడు కొమ్ము సుదర్శన్, ప్రధాన కార్యదర్శి తుడుం శ్రీనివాస్, ఉపాధ్యక్షుడు బక్కని కుమార్ JK, సంయుక్త కార్యదర్శి మొరుగు నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# గంజాయి కేసులో ఒకరిని ఇరికించే ప్లాన్.. బెడిసికోట్టిన ప్లాన్

- గంజాయి కేసులో ఇరికించే ప్లాన్ చేసిన నలుగురి అరెస్ట్, రిమాండ్
- వివరాలు వెల్లడించిన పరిగి డిఎస్పీ కరుణ సాగర్ రెడ్డి



కేసు వివరాలను విలేకరులకు వెల్లడిస్తున్న పరిగి డిఎస్పీ కరుణ సాగర్ రెడ్డి.

వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (మార్చి 26):వికారబాద్ జిల్లా పరిగి పట్టణంలో గంజాయి స్వాధీనం చేసుకున్న కేసులో నలుగురు యువకులను రిమాండ్ కు తరలించినట్లు పరిగి డిఎస్పీ కరుణ సాగర్ రెడ్డి తెలిపారు. మంగళవారం పరిగి సర్కిల్ కార్యాలయంలో పరిగి సిఐ శ్రీనివాస్, ఎస్సై సంతోష్ కుమార్ తో కలిసి విలేకరుల సమావేశాన్ని నిర్వహించి కేసుకు సంబంధించిన వివరాలను వెల్లడించారు.

ఈ నెల 25న నమ్మదగిన సమాచారంతో పరిగి పట్టణంలోని బాహర్ పెట్ లో ఓ కారులో గంజాయి ఉన్నట్లు సమాచారం రావడంతో పోలీసులు వెళ్లి అట్టి కారును స్వాధీనం చేసుకుని నిందితులను అదుపులోకి తీసుకుని విచారించగా కారు యజమాని ముషారఫ్‌పై నింద మోపడానికి సయ్యద్ ఉజాయిఫ్, పల్యా సతీష్‌లు ప్లాన్ వేసుకున్నారని తెలిపారు.

దీంతో సయ్యద్ మల్కపూర్ గ్రామానికి చెందిన సాయిరాం చారితో గంజాయి తెప్పించి ముషారఫ్ కారులో పెట్టించారు. సాయిరాం కు కొత్తిలి ప్రశాంత్ అనే యువకుడు సరఫరా చేసినట్లు విచారణ తేలిందన్నారు. 207 గ్రాముల గంజాయి లభించినట్లు తెలిపారు. దీంతో గంజాయి సరఫరా చేసిన యువకులు కొత్తిలి ప్రశాంత్, సాయిరాం చారి, నింద మోపదానికి ప్రయత్నించిన మరో ఇద్దరు యువకులు సయ్యద్ ఉజాయిఫ్, పాల్యా సతీష్ నలుగురు యువకులను రిమాండ్ కు తరలించినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పరిగి సిఐ శ్రీనివాస్, ఎస్సై సంతోష్ కుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

# కాప్రా కస్టోడియన్ భూముల కబ్జాదారులపై చర్యలు తీసుకోవాలి

- ప్రభుత్వం కస్టోడియన్ భూములను కాపాడాలి
- గతంలో స్వాధీనం చేసుకున్న భూములు తిరిగి కబ్జాకు యత్నం
- కబ్జాదారుల నుంచి ప్రాణ హాని ఉంది – రక్షణ కల్పించాలి
- మండల దేవేందర్ గౌడ్ విజ్ఞప్తి



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్(మార్చి, 26): తప్పుడు పత్రాలు సృష్టించి, కోర్టు ఆదేశాలని పేపర్లు చూపిస్తూ, సామాన్య ప్రజానీకాన్ని, వివిధ ప్రభుత్వ అధికారులను, సిబ్బందిని భయభ్రాంతులకు గురిచేస్తున్న కుషాయిగూడాకు చెందిన వ్యక్తి, కాప్రా కస్టోడియన్ భూముల భూ కబ్జాదారు డాక్టర్: శరత్ చెంద్రా రెడ్డి, కరాటే మాస్టర్ గా భూకబ్జాలకు పాల్పడుతున్న జూలకంటి నాగరాజు అలియాస్ వజ్రాక్ష్ అనే వ్యక్తులపై విచారణ చేపట్టి చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని మేడ్చల్ జిల్లా జవహర్ నగర్ కార్పొరేషన్ కు చెందిన అంబెద్కర్ నగర్ – అరుణోదయ కాలనీవాసి మండల దేవేందర్ గౌడ్ ప్రభుత్వాన్ని కోరారు. మంగళవారం ఆయన ఈ మేరకు జిల్లా కలెక్టర్ కు కలెక్టరేట్ లో ఫిర్యాదు చేశారు. అనంతరం ఆయన విలేకరులకు వివరాలు వెల్లడిస్తూ... కాప్రా మండలం సర్వే నెంబర్లు: 9,11,47,140 నుంచి 143, 151 నుంచి 153, 676 అలాగే, 677 లలో ఉన్న 90 ఎకరాల 08 గంటల కాందిశీకుల భూమి ( కస్టోడియన్ భూమి) ప్రభుత్వ , మండల తహశీల్దారు కస్టడీ లో ఉందని, దీనినిపై కొంత మంది కబ్జాదారుల కన్నేసి కాజేయటానికి కోర్టుల్లో దావాలు వేయగా 2011 దేశ సర్వోన్నత న్యాయ స్థానం దానిని కాందిషీకుల భూమిగా



ప్రకటించి, వాటిని కొట్టివేసిందన్నారు. అనంతరం ఈ భూమిని 2011లో కొందరు కాందీశీకుల వారసులకు ఏవాక్యూ భూమిగా కేటాయించగా, వారిలో కొందరు ఆ భూమిని ప్రైవేట్ వ్యక్తులకు విక్రయించారన్నారు. మిగిలిన 69.21 ఎకరాల భూమి ఇప్పటికీ ఎవాక్యూ భూమిగా ప్రభుత్వ ఆధీనంలోనే ఉన్నాయని, ఈ భూములను కాపాడవలసిన బాధ్యత రెవెన్యూ అధికారులు, జిల్లా యంత్రాంగం పై ఉందన్నారు. కాగా, పై భూమిపై హక్కు కోసం మండల వంశానికి చెందిన మా తాత ముత్తాతలు కోర్టులను ఆశ్రయించగా, వాటన్నిటినీ విచారించిన కోర్టు 2011 లో కొట్టివేసిందనీ, అయితే, కోర్టు ఆర్డర్స్: 3949/2011 ను మాకు చూపించకుండా, డాక్టర్: శరత్ చెంద్రా రెడ్డి అనే వ్యక్తి మమ్మల్ని మోసగించి జీపీఏ చేపించుకున్నారని మండల దేవేందర్ గౌడ్ ఆవేదన వ్యక్తం చేశారు. అంతేకాకుండా, మండల కుటుంభానికి చెందిన వారు తమలో తాము గొడవ పడినట్టు కోర్టును అశ్రయింప జేసి, ఆ భూమిని సామరస్య పూర్వకంగా పరిష్కరించుకోవాలని లోక్ అదాలత్ ద్వారా ఒక అవార్డ్ పొందారన్నారు. ఈ తతంగమంతా కుషాయి గూడా కు చెందిన డాక్టర్: శరత్ చెంద్రారెడ్డి అతని అనుచరులు ఆడిన ఆట అని అన్నారు. ఇదే ఆర్డర్ ను అడ్డుపెట్టుకుని శరత్ చంద్రా రెడ్డి, నాగరాజు వారి అనుచరులు పోలీస్ లు, రెవెన్యూ అధికారులను, ఇండ్ల యజమానులను బ్లాక్ మెయిలు చేస్తూ, భయభ్రాంతులకు గురి చేస్తున్నా రన్నారు. ఈ విషయాలను బయట పెట్టినందుకు శరత్ చంద్రా రెడ్డి, నాగరాజు అనుచరులు నాపై కక్ష కట్టి దాడులు చేస్తున్నారని, వీరి నుంచి నాకు ప్రాణహాని ఉందని, వీరి నుంచి నాకు రక్షణ కల్పించాలని మండల దేవేందర్ గౌడ్ జిల్లా కలెక్టర్ ను వేడుకున్నారు.

## చెంగిచెర్ల బాధితులకు

# వైఎస్ రెడ్డి ట్రస్ట్ ఆసరా

- పదిరోజులకు సరిపడ నిత్యవసర సరుకుల పంపిణీ
- దాడికి పాల్పడిన దుండగులను కఠినంగా శిక్షించాలి
- మేడ్చల్ నియోజక బీజేపీ ప్రతినిధి ఏనుగు సుదర్శన్ రెడ్డి



చెంగిచెర్ల బాధితులకు నిత్యవసర సరుకులను అందజేస్తున్న వైయస్ రెడ్డి ట్రస్ట్ సభ్యులు

మేడిపల్లి, మేజర్ న్యూస్ (మార్చి 26): చెంగిచర్ల ఘటనపై రాష్ట్ర ప్రభుత్వం స్పందించాలని బీజేపీ మేడ్చల్ నియోజకవర్గ ప్రతినిధి ఏనుగు సుదర్శన్ రెడ్డి డిమాండ్ చేశారు. ఇటివల నగర శివారు చెంగిచర్లలో జరిగిన ఘటన పై బాధితులకు బాసటగా వైఎస్ రెడ్డి ట్రస్ట్ ఆధ్వర్యంలో మంగళవారం పదిరోజులకు సరిపడ నిత్యవసర సరుకులను పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. జరిగిన సంఘటనపై కేంద్ర మంత్రి జి. కిషన్ రెడ్డి, మల్కాజిగిరి లోక్ సభ అభ్యర్థి ఈటల రాజేందర్ ఇచ్చిన ఆదేశానుసారం మేరకు బాధితులకు అండగా సరుకులను పంపిణీ చేయడం జరిగిందని పేర్కొన్నారు. ఇప్పటి కైన రాష్ట్రప్రభుత్వం మేల్కోని జరిగిన సంఘటనలో గిరిజన నిరుపేద మహిళల పై దాడికి పాల్పడిన అల్లరిమూకలపై ఎస్సీ,ఎస్టీ అట్రాసిటి కేసులను నమోదు చేసి వారికి న్యాయం జరిగే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ రూరల్ జిల్లా యువమోర్చ అధ్యక్షుడు బండారు పవన్ రెడ్డి , రాష్ట్ర మహిళ మోర్చ అధ్యక్షురాలు శిల్పరెడ్డి, రాష్ట్ర మహిళ నాయకురాలు సుగుణరెడ్డి బోడుప్పల్ కార్పొరేషన్ యువమోర్చ అధ్యక్షుడు హరిష్ యాదవ్, సత్యనారాయణ రెడ్డి వైఎస్ రెడ్డి ట్రస్ట్ సభ్యులు మహేష్, కిరణ్, సాయి తదితరులు పాల్గొన్నారు.

# ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం సర్వ సభ్య సమావేశం

**సకాలంలో రుణాలను చెల్లించండి ▸ 17% వసూలు చేస్తేనే బ్యాంకు రుణాలను ఇస్తుంది ▸ రుణాలను చెల్లించి... సహకార సంఘం బ్యాంకును కాపాడుకుందాం ▸ పిఏసిఎస్ చైర్మన్ రాజేందర్ రెడ్డి ▸ నూతన భవనం త్వరలో ప్రారంభం**



యాచారం మేజర్ న్యూస్ ( మార్చి 26): యాచారం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం సర్వసభ్య సమావేశం పిఏసిఎస్ చైర్మన్ రాజేందర్ రెడ్డి అధ్యక్షతన తో సమావేశాన్ని ఏర్పాటు చేశారు. మంగళవారం అనంతరం ఆయన మాట్లాడుతూ.. 2024. 25 సంవత్సరంలో 30 కోట్లు రుణాలను వసూలు చేయాలని.. అందులో సహకార సంఘం సిబ్బంది 7 కోట్లు వసూలు చేయగా.. మిగతావి 23 కోట్లు వసూలు చేయాల్సిందిగా సమావేశంలో సమీక్ష నిర్వహించారు. ఈ సంవత్సరం 17% రుణాలను వసూలు చేస్తే నే పై బ్యాంకు అధికారులు మన సంఘానికి లోన్లు ఇచ్చే అవకాశం ఉందన్నారు. మన బకాయిలను సకాలంలో చెల్లించనిచో.. మన బ్యాంకు కి లోన్ ఇవ్వడానికి సిద్ధంగా లేదని తెలిసి చెప్పారు. ఈనెల మార్చి 30 వరకు పెండింగ్లో ఉన్న రుణాలను వసూలు చేయాలని.. రైతులందరూ రుణాలు చెల్లించాలని కోరారు. సహకారం సంఘం అభివృద్ధికి ప్రతి ఒక్కరు తోడ్పడాలని చైర్మన్ సూచించారు. అర్హులైన వారికి క్రాప్ లోన్లు ఇవ్వడానికి సిద్ధంగా ఉందన్నారు. రైతులందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. త్వరలోనే నూతన భవనాన్ని ప్రారంభించుకోవడం జరుగుతుందన్నారు. క్రిమిసంహారక మందులు షావు కూడా ప్రారంభ చేస్తామని తెలిపారు. వ్యవసాయ పరికరాలు పనిముట్లు అందుబాటులో ఉండేటట్లు తోడ్పడుతుందన్నారు. సంఘం అభివృద్ధికి ప్రతి ఒక్కరు సహకరించాలని చైర్మన్ కోరారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ యాదయ్య. డైరెక్టర్లు పాచ్చ భాష. కొండ మధుకర్ రెడ్డి. మల్లారెడ్డి. నరేందర్ నాయక్. గోరిగే ఐలయ్య. స్వరూప. శశికళ. సీఈఓ నాగరాజు. క్యాషియర్ మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# న్యూయార్క్‌లో పేరిణి నాట్య ప్రదర్శనలో పాల్గొన్న తెలంగాణ కళాకారులు





గండిపేట్, మేజర్‌న్యూస్ (మార్చి 26) : న్యూయార్క్ తెలంగాణ తెలుగు సంస్థ ఆధ్వర్యంలో జరిగిన మహా శివరాత్రి, మహిళా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. తెలంగాణ రాష్ట్ర శాస్త్రీయ నృత్యం పేరిణి నాట్యాన్ని మొదటి సారిగా అమెరికా న్యూయార్క్‌లో ప్రదర్శించే అవకాశం కల్పించి పేరిణి నాట్యాన్ని న్యూయార్ట్ టైమ్స్ స్క్వేర్‌లో పరిచయం చేయించిన నైట్టా ప్రెసిడెంట్ వాణి సింగిరికొండకు, సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. తెలంగాణ ఖ్యాతిని ప్రపంచ దేశాల్లో గురువు పేరిణి సందీప్ ప్రదర్శనలు ప్రదర్శించి తెలంగాణ ఖ్యాతిని పెంచుతున్నారు. ప్రభుత్వ పాఠశాలలో చదువుకుంటున్న చిన్నారులు కష్టపడి పేరిణి నాట్యాన్ని నేర్చుకొని చిన్న చిన్న ప్రదర్శనలు చేసుకుంటూ దేశ విదేశాల్లో సైతం ప్రదర్శించే స్థాయికి ఎదిగారు. ప్రదర్శనలో పాల్గొన్న వారిలో పేరిణి నాట్య కళాకారులు పేరిణి కిరణ్, పేరిణి రోహిత్, పేరిణి ఇంద్రజ, పేరిణి అభినయ తదితరులు ఉన్నారు.

# ప్రతిభ గల పేద విద్యార్థినుల ఉన్నత చదువులకు దాతల ఆర్థిక తోడ్పాటు

**మాడ్గుల జడ్‌పిహెచ్‌ఎస్ 10వ తరగతి 2021-22 బ్యాచ్ టాపర్ కాట్ల అంజలితో పాటు ప్రభుత్వ జూనియర్ కళాశాల ఎంపిసి గ్రూపు టాపర్ చిక్కుడు మానసలకు రూ. 34వేల ఆర్థిక తోడ్పాటుకు ముందుకొచ్చిన ఎన్ఆర్ఐ సూధిని రవీందర్‌రెడ్డి, వాసవి క్లబ్ అధ్యక్షులు పోలిశెట్టి సురేష్‌గుప్తలు**



విద్యార్థినీలకు ఆర్థిక సహాయం అందజేస్తున్న పోలిశెట్టి సురేష్‌గుప్త



పేద విద్యార్థినీలకు ఆర్థిక తోడ్పాటునందించిన ఎన్ఆర్ఐ సూధిని రవీందర్‌రెడ్డి

మాడ్గుల, మేజర్‌న్యూస్ (మార్చి 26): పేదరికం ఉన్నత విద్యకు అడ్డుకాకూడదన్న తలంపుతో ఇద్దరు పేద విద్యార్థుల ఉన్నత విద్యకు ఆర్థిక తోడ్పాటునందించిన దాతలకు స్థానికులు జేజేలు పలుకుతున్నారు. మాడ్గుల మండల కేంద్రంలోని జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల 2021–22 బ్యాచ్ 10వ తరగతిలో టాపర్‌గా నిలిచిన కాట్ల అంజలితో పాటు ప్రభుత్వ జూనియర్ కళాశాల ఎంపిసి గ్రూపు టాపర్‌గా నిలిచిన చిక్కుడు మానసలు ఉన్నత విద్యకు ఆర్థిక ఇబ్బందులు పడుతున్నట్లు స్థానిక జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు, యూటిఎఫ్ ఉపాధ్యాయసంఘం మండల అధ్యక్షులు ఎం. దేవయ్య, పాఠశాల పూర్వ విద్యార్థి, కాంగ్రెస్ నాయకులు మసున విష్ణునేతలు మండల కేంద్రానికి చెందిన ఎన్ఆర్ఐ సూధిని రవీందర్‌రెడ్డి, హైద్రాబాద్ వాసవీక్లబ్ అధ్యక్షులు , మాడ్గుల ఆర్యవైశ్య సంఘం నేత పోలిశెట్టి సురేష్ గుప్తలకు వివరించారు. ఈ మేరకు స్పందించిన సూధిని రవీందర్‌రెడ్డి మానసకు 15వేల రూపాయలతో పాటు అంజలికి 15వేల రూపాయల ఆర్థిక సహాయం అందించారు. అదేవిధంగా హైద్రాబాద్ వాసవీక్లబ్ అధ్యక్షులు పోలిశెట్టి సురేష్‌గుప్త ఇరువురు విద్యార్థినీలకు 4వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించారు. ఈ మేరకు మంగళవారం స్థానిక జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమంలో విద్యార్థినీలు అంజలి, మానసలకు వారు 34వేల రూపాయలను అందజేశారు. ఈ సందర్భంగా పేద విద్యార్థినీల ఉన్నతచదువులకు ఆర్థిక తోడ్పాటునందించిన ఎన్ఆర్ఐ సూధిని రవీందర్‌రెడ్డి, వాసవీక్లబ్ అధ్యక్షులు పొలిశెట్టి సురేశ్‌గుప్తలకు యూటిఎఫ్ మండల అధ్యక్షులు దేవయ్య, ఉపాధ్యాయులు అమర్, పూర్వ విద్యార్థి మసున విష్ణులు కృతజ్ఞతలు తెలిపారు. దాతలు అందించిన ప్రోత్సాహంతో కోచింగ్ తీసుకోని ఎంసెట్‌లో మంచి ర్యాంకు సాధిస్తామని ఈ సందర్భంగా మానస, అంజలి ధీమా వ్యక్తం చేస్తూ దాతలకు ధన్యవాదాలు తెలిపారు. అదేవిధంగా సూధిని రవీందర్‌రెడ్డి మాట్లాడుతూ ప్రతిభ కలిగిన ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు తనవంతు సహాయ సహకారాలు ఎల్లవేళలా ఉంటాయని, విద్యార్థులు క్రమశిక్షణ, పట్టుదలతో విద్యాభ్యాసంగావించి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ఆయన కోరారు.

# ఎస్‌ఎఫ్‌ఐ డివిజన్ స్థాయి నూతన కమిటీ ఎన్నిక





ఇబ్రహీంపట్నం,మేజర్ న్యూస్ (మార్చి 26): ఎస్ఎఫ్ఐ విద్యార్థి సంఘం డివిజన్ స్థాయి అధ్యక్ష, కార్యదర్శులను నూతనంగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి బి.శంకర్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. మంగళవారం రంగారెడ్డి జిల్లా ఇబ్ర హీం పట్నం మండల కేంద్రంలో పాషా నరహరి స్మారక కేంద్రంలో నిర్వ హించిన డివిజన్ స్థాయి ఎస్ఎఫ్ఐ విద్యార్థుల విస్తృత స్థాయి సమావేశానికి ఆయన ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడుతూ డివిజన్ స్థాయి నూతన కమిటీ అధ్యక్షులుగా బోడ వంశీ , కార్యదర్శిగా ఏర్పుల తరంగ్ , 15 మంది సభ్యులతో నూతన కమిటీనీ ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు పేర్కొన్నారు. విద్యా రంగాన్ని అభివృద్ధి చేయడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఘోరంగా విఫలం చెందాయని విమర్శించారు. ప్రభుత్వ ప్రైవేటు విద్యాసంస్థలలో విద్యను అభ్యసిస్తున్న విద్యార్థుల ఫీజు రియంబర్స్మెంట్ పై , విద్యార్థుల సమస్యలపై రాజీ లేని పోరాటం చేయాలని నూతన కమిటీకి సూచించారు. మతోన్మాద ప్రభుత్వాలు గద్దె దిగడానికి విద్యార్థి సంఘాలు సైతం ఉద్యమించాలని పిలుపునిచ్చారు. అనంతరం నూతన అధ్యక్ష కార్యదర్శులు మాట్లాడుతూ ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ తమపై పెట్టిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలపై అహర్నిశలు ఉద్యమించి ఎస్ఎఫ్ఐ విద్యార్థి సంఘాన్ని బలోపేతం చేయడానికి అహర్నిశలు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ పదవులకు సహకరించిన జిల్లా నియోజకవర్గ కమిటీ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సమావేశంలో శ్రీకాంత్, విప్లవ్, రాకేష్, అభిలాష్, లక్ష్మణ్, రాకేష్, వినయ్, మోబిన్ తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్‌ఎస్‌ను భారీ మెజారిటీతో గెలిపించాలి : ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్



గండిపేట్, మేజర్‌న్యూస్ (మార్చి 26) : చేవెళ్ల పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ గెలుపే లక్ష్యంగా ప్రతి నాయకుడు శ్రమించాలని రాజేంద్రనగర్ నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ నాయకులకు ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్ పిలుపునిచ్చారు. మంగళవారం నార్సింగిలో ఏర్పాటు చేసిన చేవెళ్ల పారమెంట్ ఎన్నికల సన్నాహక సమావేశంలో ఆయన మాజీ మంత్రి, ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి, ఎమ్మెల్యే కాలే యాదయ్య, ఎమ్మెల్సీలు సురభి వాణిదేవీ, యెగ్గె మల్లేశం, దయానంద్ గుప్త, చేవె ళ్ల పార్లమెంట్ నియోజకవర్గం బీఆర్ఎస్ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్‌లతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్ మాట్లాడుతూ.. కాసాని జ్ఞానేశ్వర్‌ను భారీ మెజారిటీతో గెలిపించాలన్నారు. ప్రజలతో మమేకం అయిన ఓ మంచి వ్యక్తి, జెడ్పీ చైర్మెన్‌గా, ఎమ్మెల్సీగా ఈ ప్రాంతానికి ఆయన ఎంతో సేవ చేశారని తెలిపారు. బడుగు, బలహీన వర్గాల గొంతుకగా జ్ఞానేశ్వర్ వాణి పార్లమెంట్‌లో వినిపించేలా చేద్దామన్నారు. 96 కులాల బీసీ ఐక్య వేదికను ఏర్పాటు చేసి అందరి ఐక్యతకు పాటు పడ్డారని కొనియాడారు. రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారం కోల్పోతే ప్రస్తుత ఎంపీ కష్టకాలంలో పార్టీని వదిలివెళ్లారని దుయ్యబట్టారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మెన్ రేఖాయాదగిరి, నాగేష్ యాదవ్, డి.వెంకటేష్, బీ.విష్ణు, రాజు, యాదయ్య, బక్కని సాయి, బెంజిమెన్, విక్రమ్, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పార్లమెంట్ ఎన్నికల విధులు నిర్వహించే

# ఆఫీసర్లకు రూట్స్ వారీగా విధులు కేటాయింపు

### జిల్లా అదనపు కలెక్టర్ రాహుల్ శర్మ వెల్లడి



సమావేశంలో మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ రాహుల్ శర్మ

వికారాబాద్ జిల్లా ప్రతినిధి,మేజర్ న్యూస్ (మార్చి26): జిల్లాలో జరిగే సాధారణ లోక్ సభ ఎన్నికలకు సంబంధించిన పోలింగ్ విధులు నిర్వహించే రూట్ ఆఫీసర్లు మరియు సెక్టోరియల్ ఆఫీసర్లకు రూట్ వారిగా విధులు కేటాయించినట్లు జిల్లా అదనపు కలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు.మంగళవారం ఆయన కలక్టరేట్‌లోని సమావేశమందిరంలో పోలింగ్ విధులు నిర్వహించే రూట్ ఆఫీసర్లు మరియు సెక్టోరియల్ ఆఫీసర్లతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ....రూట్ ఆఫీసర్లు,సెక్టోరియల్ ఆఫిసర్లు తమ రూట్ల వారిగా వారికి కేటాయించిన ఎన్నికలకు సంబంధించి పోలింగ్ కేంద్రాలకు సీరియల్ నంబర్ల వారిగా రూట్ ఆఫీసర్లు మరియు సెక్టరియాల్ అధికారులకు కేటాయించిన రూట్లను చెక్ చేసుకోవాలని సూచించారు. రూట్లకు సంబంధించి రూట్ మ్యాపులు మరియు ఎన్నికల పోలింగ్ కేంద్రాల వారిగా జాబితా అందజేశారు. ఈ సమావేశంలో వికారాబాద్ డీఎస్పీ శ్రీనివాస్ రెడ్డి, సెక్టోరియల్ అధికారులు, రూట్ అధికారులు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# బ్యూటిషియన్ కోర్సుతో స్వయం ఉపాధి

### ● లతాస్ బ్యూటి హబ్ సీఈఓ లత వెల్లడి ● వికారాబాద్‌లో మహిళలు,విద్యార్థినులకు వన్డే మేకప్ మాస్టర్ క్లాస్



వన్డే మేకప్ మాస్టర్ క్లాస్‌లో పాల్గొన్న మహిళలు,విద్యార్థులు.

వికారాబాద్,మేజర్‌న్యూస్(మార్చి26):బ్యూటిషియన్ కోర్సు నేర్చుకోవడం వలన మహిళలు,విద్యార్థినులకు స్వయం ఉపాధి పొందే అవకాశం ఉందని లతాస్ బ్యూటి హబ్ సీఈఓ లత వెల్లడించారు.వికారాబాద్‌లో మంగళవారం లతాస్ బ్యూటి హబ్ ఆధ్వర్యంలో వన్డే మేకప్ మాస్టర్ క్లాస్ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో బ్యూటిషన్ కోర్స్‌పై అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమానికి లతాస్ బ్యూటీ హబ్ సీఈఓ లతా మహిళలు,విద్యార్థినిలకు ఇనిషియేట్ చేశారు. ఈ సందర్భం గా ఆమె మాట్లాడుతూ.....మహిళలు మరియు విద్యార్థులకు బ్యూటిషన్ కోర్స్ తీసుకోవడం వల్ల చాలా లాభాలు ఉంటాయన్నారు. బ్యూటిషియన్‌లో శిక్షణ పొందిన తర్వాత వారి సొంత కాళ్లపై నిలబడే అవకాశం ఉంటుందని వెల్లడించారు. బ్యూటిషియన్ కోర్సులో శిక్షణ పొందిన అనంతరం మహిళలు, విద్యార్థులు వారే సొంతంగా బ్యూటిషియన్ హబ్‌లు ఏర్పాటు చేసుకుని లబ్దిపొందవచ్చని ఆమె తెలిపారు.అనంతరం ఆమె మహిళలకు విద్యార్థులు సర్టిఫికెట్లు అందజేశారు.ఈ కార్యక్రమంలో దాదాపు 50 మంది మహిళలు,విద్యార్థులు పాల్గొని బ్యూటిషియన్ కోర్సుపై అవగాహన పొందారు.ఈ కార్యక్రమంలో లతాస్ బ్యూటి హబ్ టీం సభ్యులు నిఖిత,భాను, భావాని, సృజన, అనూష,తదితరులు పాల్గొన్నారు.



# రోడ్డులోనే వే బ్రిడ్జి ఏర్పాటు

### చూసిచూడనట్లుగా వ్యవహరిస్తున్న అర్ అండ్‌బి శాఖ, పంచాయతి అధికారి



కీసర-శామీర్‌పేట దారిలో రోడ్డులో ఏర్పాటు చేస్తున్న వే బ్రిడ్జి.

కీసర,మేజర్‌న్యూస్: కీసర-శామీర్‌పేట ప్రదాన దారిలో రోడ్డులోనే వే బ్రీడ్జి ఏర్పాటు చేస్తున్న అటు అర్ అండ్ బి శాఖ, ఇటు కీసర పంచాయతి అధికారి చూసిచూడన్నట్లు వ్యవహరిస్తున్నారు. ఘట్‌కేసర్ నుండి శామీర్‌పేట ప్రధాన రోడ్డు 200ఫీట్ల వెడల్పు ఉందనే విషయం తెలిసింది. ఈ దారిలో ఏలాంటి లేఅవుట్లు, నిర్మాణాలు జరిపిన అనుమతులు దానికి అనుగుణంగానే అధికారులు ఇస్తుంటారు కాని అదేందో మరి ప్రధాన రోడ్డు అందులో మూలమలుపు వద్ద కొందరు అక్రమార్కులు ఇష్టానికి వే బ్రిడ్జి ఏర్పాటు చేస్తున్న ఈ అధికారులు కిమ్మన్నరే. పేదవారు ఏవైన నిర్మాణాలు జరుపుకుంటే అమాంతం విరుచుకుపడే ఉత్తమ పంచాయతి అధికారులు ఇలా నిబంధనలు తుంగలో తొక్కుతూ వ్యాపారాల కోసం బ్రిడ్జిలు ఏర్పాటు చేసుకుంటే చర్యలు తీసుకోకపోవడం వెనుక ఏం స్వాలాభం ఉందోనని కీసర గ్రామస్థులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. ప్రత్యేక అధికారుల పాలన మరి ఏం చర్యలు తీసుకుంటారో చూడాలంటున్నారు.

# వైభవంగా శ్రీకరుమారియమ్మకు భోనాలు

### ● అమ్మవారిని దర్శించుకున్న పలువురు ప్రముఖులు
### ● అన్నదానం నిర్వహించిన రాయిల శ్రావణ్‌గుప్త



కీసర,మేజర్‌న్యూస్: కీసరగుట్ట దారిలోని శ్రీ కరుమారియమ్మ అమ్మవారి భోనాల సమర్పణ వైభవంగా జరిగింది. కీసర గ్రామానికి చెందిన తమిళ్లియన్స్ మంగళ వారం తెల్లవారు జామున అమ్మవారి ఆలయం ముందు అగ్ని గుండం దాటడంతో పాటు భోనాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. పచ్చటి వాతావరణం చుట్టు ఆహ్లాదకర మైన వాతావరణం ఉండటంతో భక్తులు కూడా ఆలయం వద్దకు విచ్చేసి సాయం త్రం వరకు కుటుంబసమేతంగా గడిపారు. భక్తులకు తనవంతు గా భోజనం అందించాలనే మంచి ఉద్దేశ్యంతో కీసర గ్రామ మాజీ ఉపసర్పంచ్ రాయిల శ్రావ ణ్‌గుప్త దంపతులు స్వచ్ఛంధంగా అన్నదానం నిర్వహించారు. అమ్మవారి సేవల్లో రాష్ట్ర ఎంపీపీల ఫోరం అధ్యక్షులు, ఘట్కేసర్ మండల ఎంపీపీ ఏనుగు సుదర్శన్ రెడ్డి, బోగారం ఎంపిటిసి వెంకటరెడ్డి, కీసర శ్రీరామాలయ ఆలయ చైర్మన్ నాయ కపు వెంకటేశ్, కీసర మాజీ ఎంపిటిసి బెలిదె రమేశ్‌గుప్త, మచ్చాని జంగయ్య యాదవ్, మండల కాంగ్రెస్ వ ర్కింగ్ ప్రెసిడెంట్ రామిడి విజయ్‌రెడ్డి, నల్ల వెంకట రెడ్డి, సత్యానారాయణ రెడ్డి, శివ నాయక్, గుండె నరేష్, అశోక్ గౌడ్‌లతో పాటు పలువురు పాల్గొన్ని తరించారు.



## బిఆర్ఎస్ నాయకుడు కమాలకర్ రెడ్డిపై హత్య యత్నానికి పాల్పడిన వ్యక్తి అరెస్ట్,రిమాండ్‌కు తర లింపు

### ● మీడియాకు వివరాలు వెల్లడించిన టౌన్ సీఐ ఎ.నాగరాజు

వికారాబాద్,మేజర్‌న్యూస్(మార్చి26):పాత వ్యక్తిగత కక్ష్యలు మనసులో పెట్టుకొని వికారాబాద్ మండలం పులుసుమామిడి గ్రామ మాజీ సర్పంచ్, బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు కమాలకర్ రెడ్డి పై హోలీ పండుగ రోజు దాడి చేసిన అదే గ్రామానికి చెందిన నాగిరెడ్డి (36) ని అరెస్ట్ చేసినట్లు మంగళవారం వికారాబాద్ సిఐ నాగరాజు తెలిపారు. నిందితుడిపై ఐపీసీ సెక్షన్ 307 ( హత్య ప్రయత్నం ) క్రింది కేసు నమోదు చేసినట్లు చెప్పారు. ఆరెస్ట్ చేసిన నాగిరెడ్డిని వికారాబాద్ జెఎఫ్సిఎం ముందు హాజరుపర్చడం జరిగిందన్నారు.

## నీటి కుంటలో పడి వృద్ధురాలు మృతి



కుల్కచర్ల రూరల్,మేజర్ న్యూస్ (మార్చి 26):నీటి కుంటలో పడి వృద్ధురాలు మృతి చెందిన సంఘటన కుల్కచర్ల మండల పోలీస్ స్టేషన్ లో చోటుచేసుకుంది. ఎస్ఐ అన్వేష్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం... కుల్కచర్ల గ్రామానికి చెందిన శవుకు వెంకటమ్మ (55) మండల కేంద్రంలోని పట్లోళ్ల కుంటలో చనిపోయి ఉందని స్థానికులు సమాచారం ఇవ్వగా స్థానికుల సహాయంతో మృతురాలిని కుంటలో నుండి బయటికి తీసి మృతదేహాన్ని పరిగి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు తెలిపారు. మృతురాలి భర్త కృష్ణయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## కొడంగల్ బార్ అసోసియేషన్ కమిటీ ఎన్నిక



ఎన్నికైన కొడంగల్ బార్ అసోసియేషన్ నూతన కమిటీ సభ్యులు

కొడంగల్, మేజర్ న్యూస్ (మార్చి 26): కొడంగల్ న్యాయవాదుల బార్ అసోసియేషన్ కమిటీని మంగళవారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా బి.వెంకట య్య, ఉపాధ్యక్షుడిగా సంతోష్‌కుమార్, ప్రధాన కార్యదర్శిగా భాగ్యలత, సంయుక్త కార్యదర్శిగా కృష్ణంరాజు, ట్రైజరర్‌గా రమేశ్, లైబ్రెరియన్‌గా కృష్ణ, క్రీడలు, సం స్కృతి కార్యదర్శిగా రాములు ఎన్నికయ్యారు. ఎన్నికైన కమిటీ సభ్యుల పదవీ కాలం ఏప్రిల్ 1, 2024 నుంచి మార్చి 31, 2025 వరకు కొనసాగుతుందని తెలిపారు.

# కలప లారీ పట్టివేత



కొడంగల్, మేజర్ న్యూస్ (మార్చి 26): అనుమతులు లేకుండా కలపను తరలిస్తున్న లారీని పట్టుకున్నట్లు కొడంగల్ ఎస్ఐ భరత్‌కుమార్‌రెడ్డి తెలిపారు. మంగళవారం కొడంగల్ పట్టణంలోని అంబేడ్కర్ చౌరస్తా మీదుగా కర్నాటక నుంచి హైదరాబాద్‌కు అక్రమ కలప లోడ్‌తో వెళ్తున్న కేఏ 28 ఏఏ 8680 నెంబరు గల లారీని పోలీసులు తనిఖీ చేయగా పట్టుబడినట్లు తెలిపారు. అనుమతులు లేకుండా కలపను తరలిస్తూ పట్టుబడటంతో కేసు నమోదు చేసి లారీని ఫారెస్టు అధికారులకు అప్పగించినట్లు ఎస్ఐ తెలిపారు.

## దొంగకు ఒక ఏడాది జైలు శిక్ష, జరిమాన

### తీర్పు వెల్లడించిన మేజిస్ట్రేట్ శివలిలా

తాండూరు మేజర్ న్యూస్(మార్చి 26):తాండూరు పట్టణంలోని పాత తాండూరు రైల్వే గేటు దగ్గర నివాసం ఉండే పల్లవి అనే మహిళ ఇంట్లో గత ఏడాది ఇంట్లో జొరబడి దొంగతనానికి పాల్పడిన కేసులో నింధితునిగా ఉన్న ఇక వ్యక్తికి ఏడాది పాటు జైలు శిక్ష తోపాటు ఐదు వందల రూపాయలు జరిమానా విధిస్తూ మంగళవారం నాడు తాండూరు జ్యూడిషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్టేట్ శ్రీమతి శివలిలా తీర్పును వెల్లడించారు. ఈ విషయాన్ని తాండూరు టౌన్ సిఐ సంతోష్ కుమార్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. గత ఏడాది డిసెంబర్ 12వ తేదీన అబ్దుల్ నసిర్ అనే వ్యక్తి శ్రీమతి పల్లవి ఇంట్లోకి జొరబడి దొంగతనం చేశారు. అప్పట్లో నసిర్ ను అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. కేసు పూర్వపరాలను పరిశీలించి నిందితునికి ఒక ఏడాది జైలు శిక్ష, ఐదు వందల రూపాయల జరిమాన విధించినట్లు సిఐ సంతోష్ కుమార్ వెల్లడించారు.

# మొండి గౌరెల్లిలో కంపెనీలు వద్దు

- ప్రభుత్వ అధికారులు సర్వేను నిలిపివేయాలి - యాచారం తహసీల్దార్‌కు కాంగ్రెస్. బిజెపి వినతి పత్రం అందజేత
- రైతులకు అండగా ఉంటాం.. కిసాన్ మోర్చ రాష్ట్ర కార్యదర్శి మర్రిపల్లి అంజయ్య... గొడుకండ్ల ప్రవీణ్





యాచారం మేజర్ న్యూస్ ( మార్చి 26): మండల పరిధిలో మొండి గౌరెల్లి లో ఎలాంటి కంపెనీలు వద్దు అని కిసాన్ సెల్ రాష్ట్ర కార్యదర్శి మర్రిపల్లి అంజయ్య ఒక ప్రకటనలో తెలిపారు. మంగళవారం అనంతరం ఎంపీటీసీ తాండ్ర లక్ష్మమ్మ ఆధ్వర్యంలో తాసిల్దార్ కు వినతి పత్రం అందజేశారు. గ్రామంలో అసైన్మెంట్ భూమి సర్వేనెంబర్ 19. 68. 127 లో ఎక్కువ శాతం ఎస్సి,. బీసీల భూములు ఉన్నాయని అన్నారు. మా భూముల్లోనే రైతులు ఆధారపడి జీవనం సాగిస్తున్నారని తెలియజేశారు. ధరణి వల్ల భూములు పట్టాకాలములో ఎక్కించలేదని అన్నారు. చాలాసార్లు తాసిల్దార్ కార్యాలయం ముందు రైతులు ఎన్ని సార్లు తిరిగిన భూములు పట్టా కాలంలో ఎక్కించకపోవడం దారుణం అన్నారు. ఆ భూములను ప్రభుత్వం కంపెనీలు పెట్టాలని ఉద్దేశం సరి అయింది కాదని అన్నారు. రైతులకు అండగా ఉంటామని బిజెపి నాయకులు భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షుడు తాండ్ర రవీందర్. సందీప్ రెడ్డి. రాజ వర్ధన్ రెడ్డి. కట్టెల నరసింహ. గూడాల వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.అర్హులైన రైతులకు పట్టాలు ఇవ్వాలి సాగు చేసుకుంటున్నా రైతులను ఆదుకోవాలి. రైతులకు అండగా ఉంటాం..గోడుకండ్ల కండ్ల ప్రవీణ్..మొండి గౌరెల్లి లో రైతులు సాగు చేసుకుంటున్న అసైన్మెంట్ భూములలో సర్వేనెంబర్ 19. 68. 12 7 లలో ఎలాంటి కంపెనీలు అనుమతులు ఇవ్వద్దని యాచారం తహసిల్దార్ కు వినతిపత్రం కాంగ్రెస్ పార్టీ నాయకులు మరియు గ్రామ ప్రజలతో వినతి పత్రం అందజేశారు. మాట్లాడుతూ గత 60 సంవత్సరాలుగా ఈ భూముల పైన వ్యవసాయం ఆకుకూరలు. కూరగాయలు. వ్యవసాయం చేసుకుంటూ పాడి పరిశ్రమ పై ఆధారపడి జీవిస్తున్నామని తెలిపారు. ఆ రైతులను అన్యాయం చేస్తే ఊరుకునేలేదని హెచ్చరించారు. కార్యక్రమంలో ముత్యాల రెడ్డి. నక్క బాలరాజు యాదవ్. కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు బడే కుమార్. సంగం రవి. మేకల యాదయ్య. గుర్రం రఘు మారెడ్డి. కాసుల మల్లారెడ్డి. కట్టెల మహేందర్. శివ. తాండ్ర షామ్ తదితరులు పాల్గొన్నారు.

# రంజాన్ మాసంలో అద్భుత వంటకం హలీం



జల్ పల్లి మేజర్ న్యూస్‌మార్చ్ 26) : రంజాన్ పవిత్ర మాసంలో ముస్లింలు చేసే ఉపవాసదీక్షతో పాటు ఠక్కున గుర్తుకు వచ్చేది అద్భుత వంటకం హలీమ్.మాంసం,చికెన్ తోపాటు వివిధ రకాల సుగంధ ద్రవ్యాలు, మసాల దినుసులు, గోధుమ రవ్వ, గులాబీ రెక్కల పొడి, నెయ్యితో తయారయ్యే ఈ హలీంలో అన్ని రకాల పోషకాలు ఉంటాయి.హలీం తినటంతో ఆకలిని కొంత సేపు నిలుపుకోవచ్చని వివిధ ప్రాంతాల నుంచి వచ్చేవారు ఇఫ్తార్ తర్వాత ఆలస్యంగా ఇంటికి వెళ్లి భోజనం చేసేవారు హలీంను తింటారు. మామూలుగా ఉదయం ఫజర్ నమాజ్ తో ప్రారంభమయ్యే ఉపవాసం సాయంత్రం పూర్తవుతుంది.ఉదయం సహరీ నుంచి మంచినీరు కూడా ముట్టుకోకుండా ఉండటం వలన ఒకేసారి గట్టి పదార్థం తింటే అరగవు కనుక ఉపవాసాన్ని ఖర్జూర పండ్లు ఇతర పండ్లతో ముగించి అనంతరం పోషక విలువలు అధికంగా ఉండి త్వరగా జీర్ణం అయ్యే విధంగా మాంసాన్ని ఉడికించి వివిధ రకాల విటమిన్లు ఉండే హలీంను భుజించ డానికి ముస్లింలు ఇష్టపడతారు.

హలీం తయారీ ఇలా...........

మాంసాన్ని బాగా ఉడికించడానికి ముందే బట్టీలు తయారుచేసి ఇటుకలు, బంకమట్టి తయారుచేస్తున్న సమయంలో పాత్రను బట్టీలోనే అమర్చుతారు.హలీం తయారీకి మొదట మాంసం లేదా చికెన్ ను బాగా ఉడికిస్తూ వాటిలో పచ్చి మిర్చి, ఉల్లి, అల్లం వెల్లుల్లి పేస్ట్ అన్నిరకాల మసాలా దినుసులు, కొబ్బరి పొడి, సుగంధ ద్రవ్యాల పొడి, గులాబీ రేకుల పొడి, గోధుమ రవ్వ, కొత్తిమీర, పుదీన, బాదాం, జీడిపప్పు తదితర పదార్థాలను బావర్చీలు ఒకటి తర్వాత ఒకటి వేస్తుంటారు. ఆ తర్వాత మాంసం ముద్దగా తయారయ్యే వరకు ఉడికిస్తారు.ఆ తర్వాత దానిని వేరే పాత్ర లో వేసి కట్టెల ఘోటాతో కొడుతూ మెత్తగా చేస్తారు.హలీంలో నెయ్యి, కొత్తిమీర,పుదీన వేసి ఇస్తారు. హలీం ఆరగించటం వలన త్వరగా ఆకలి అనిపించదు. దానిలో ఉండే పోషకపదార్థాల వల్ల ఉదయం సమ యంలో దాహం కూడా కాదు.హలీంలో ఉండే పోషకాల వల్ల శరీరాన్ని త్వరగా అలసట చెందకుండా కాపాడుతుంది.



# రంగారెడ్డి జిల్లా ఓబీసీ మోర్చా అధ్యక్షునిగా దుద్దాల లక్ష్మీనారాయణ



గండిపేట్, మేజర్‌న్యూస్ (మార్చి 26) : భారతీయ జనతా పార్టీ ఓబీసీ మోర్చా బలోపేతానికి శక్తివంఛన లేకుండా కృషి చేస్తానని రంగారెడ్డి జిల్లా ఓబీసీ మోర్చా అధ్యక్షులు దుద్దాల లక్ష్మీనారాయణ అన్నారు. రెండవ సారి ఆయనను రంగారెడ్డి జిల్లా బీజేపీ అధ్యక్షులు బొక్క నర్సింహ్మారెడ్డి నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రంగారెడ్డి జిల్లా పరిధిలో బీజేపీ పార్టీని బలోపేతం చేసేందుకు కృషి చేయడం జరుగుతుందన్నారు. అందరినీ కలుపుకొని పోతూ పార్టీని రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో 17 ఎంపీ స్థానాలు సాధించేందుకు శ్రమించాలన్నారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలను ఈ ఎన్నికల్లో కోలుకోలేని దెబ్బ తగలడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. తనపై నమ్మకంతో బాధ్యతలు అప్పగించిన జిల్లా అధ్యక్షులు, రాష్ట్ర, కేంద్ర నాయకత్వాలకు ఆయన ధన్యవాదాలు తెలిపారు.

## తుర్కయంజాలు మున్సిపాలిటీలో ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాలు నిర్వహించడం మంచి శుభపరిణామం : కౌన్సిలర్ మర్రి మాధవి మహేందర్ రెడ్డి



తుర్కయంజాలు, మేజర్ న్యూస్, (మార్చి 26) : తుర్కయంజాలు మున్సిపాలిటీ పరిధిలో గల అన్ని వార్డుల్లో ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాలు నిర్వహించడం మంచి శుభపరిణామం అని 8వ వార్డు కౌన్సిలర్ మర్రి మాధవి మహేందర్ రెడ్డి పేర్కొన్నారు. ఇబ్రహీంపట్నం నియోజకవర్గం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి, స్థానిక మున్సిపల్ చైర్ పర్సన్ మల్ రెడ్డి అనురాధ రాం రెడ్డి ఆదేశాల మేరకు మంగళవారం మున్సిపాలిటీ పరిధిలోని 8వ వార్డులో కమీషనర్ బి. సత్యనారాయణ రెడ్డితో కలిసి అరుంధతి కాలనీ, బృాఎందావన్ కాలనీ,వైట్ ఫీల్డ్, సరిగమ సిటీ తదితర కాలనీలల్లో ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా కౌన్సిలర్ మాధవి మహేందర్ రెడ్డి మాట్లాడుతూ సింగల్ యూజ్ ప్లాస్టిక్ వినియోగించకుండా ప్రతి ఒక్కరు జూట్ బ్యాగులను ఉపయోగించాలని అన్నారు.మున్సిపల్ పరిధిలో ఇంటింటికి చెత్త సేకరించే ఆటోలోనే తడి చెత్త, పొడి చెత్త వేర్వేరు గా ఇవ్వాలని, ప్రజలు ఎవ్వరు కూడ చెత్తను బహిరంగ ప్రదేశాలో వేయకూడదన్నారు.ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమంలో రోడ్డుకు ఇరువైవులా పొదలను తొలగించుట,గుంతలను పూడ్చుట, రోడ్లను చదును చేయుట ప్లాస్టిక్ సేకరణ,రోడ్లను శుభ్ర పరుచుట, కాలనీలల్లో దోమల నివారణకు పాగింగ్ చేయుట,దోమ లార్వ ను నియంత్రించే రసాయనలను పిచికారి చేయుట వంటి కార్యక్రమాలు ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో శానిటేషన్ ఇన్స్పెక్టర్ ప్రవీణ్ కుమార్, ఇ.ఇ హరీష్, నాగేష్, జవాన్ మధు, కాలనీ వాసులు పాల్గొన్నారు.

# చింతలపల్లి వద్ద మద్యం బాటిళ్ల పట్టివేత

## ఎస్సై బలరాం నాయక్



ఆమనగల్లు, మేజర్ న్యూస్ (మార్చి 26 )ప్రభుత్వ నియమ నిబం. దనలకు విరుద్ధంగా ఎన్నికల నియ మావళి అమల్లో ఉన్నందున ఎవరైనా గ్రామీణ ప్రాంతాల్లో బెల్టు షాపులు నిర్వహిస్తే కఠిన చర్యలు తప్పవని ఆమనగల్లు ఎస్సై బలరాం నాయక్ అన్నారు. మంగళవారం చింతలపల్లి గ్రామంలో వాహనాలు తనిఖీ చేస్తుండగా తలకొండపల్లి మండలం వెంకట్రావుపేట గ్రామానికి చెందిన ఎండి అశ్రఫ్ తన కిరాణా షాపులో మద్యాన్ని అమ్మేందుకు 11.5 లీటర్ల లిక్కర్ బాటిల్ అక్రమంగా తరలిస్తుండగా పట్టుకున్నట్లు ఆయన తెలిపారు. కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్సై తెలిపారు. ఎవరైనా బెల్ట్ షాపులు నిర్వహిస్తే కఠిన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు.

# క్రషర్ గుంతలో పడి యువకుడు మృతి

- చౌరస్తాలో మృతుదేహంతో రాస్తారోకో చేసిన కుటుంబ సభ్యులు





కొందుర్గు, మేజర్ న్యూస్ ( మార్చి 26 ) : క్రషర్ గుంతలో పడి యువకుడు మృతి చెందిన సంఘటన రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్ నియోజకవర్గం కొందుర్గు మండల కేంద్రంలో చోటు చేసుకుంది. మంగళవారం సాయంత్రం కొందుర్గు మండల కేంద్రం గ్రామానికి చెందిన బోయ సాయి (22) అనే యువకుడు రెండు క్రషర్ మిషిన్‌ల మధ్యలో ఉన్న గుంతలో పడి అక్కడికక్కడే మృతి చెందాడు. ఈ సమాచారం తెలుసుకున్న కుటుంబ సభ్యులు పోలీసులు అక్కడికి చేరుకుని నీటి గుంతలో మృతి చెందిన సాయిని బయటికి తీశారు. దాంతో యువకుడి మృతి దేహంతో కొందుర్గు ముఖ్యకూడలి చౌరస్తాలో దర్నా నిర్వహించి ఆందోళనకు దిగారు. ప్రభుత్వం నిబంధనలకు విరుద్ధంగా ఏర్పాటు చేయడం వల్లనే యువకుడు అందులో పడి మృత్యువాత పడ్డాడని మండల ప్రజలు ఆరోపించారు. రాస్తారోకో చేయడంతో సుమారు గంట పాటు ఏక్కడికక్కడ వహానాలు నిలిచి పోయాయి. ఈ విషయాన్ని తెలుసుకున్న కొందుర్గు ఎస్ఐ కృష్ణ తన సిబ్బందితో హుటాహుటిన ముఖ్యకూడలి చౌరస్తావద్దకు చేరుకుని రాస్తారోకో చేస్తున్న మృతుడి కుటుంబ సభ్యులకు సర్దిచెప్పి అక్కడి నుంచి పంపించారు.

# మనిషి ఆలోచన విధానంతోనే ఆరోగ్యం, ఆనందం



ఘట్కేసర్, మేజర్ న్యూస్(మార్చి, 26):మనిషి ఆలోచన విధానంతోనే ఆరోగ్యం, ఆనందం వస్తుందని కోఠి మహిళా యూనివర్శిటీ అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ వినిత పాండే అన్నారు. ఘట్కేసర్ మండలం వెంకటాపూర్ అనురాగ్ యూనివర్సిటీ ఆవరణంలో అడ్వాన్సు సైకలాజికల్ సర్వీసెస్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా, అనురాగ్ యూనివర్సిటీ సంయుక్తంగా నిర్వహించిన ఇంటర్నేషనల్ హ్యాపినేస్ డే సందర్భంగా సైన్స్ ఆఫ్ హ్యాపినెస్ సదస్సు జరిగింది. ముఖ్య అతిధిగా వినిత పాండే అసిస్టెంట్ ప్రొఫెసర్ మహిళా యూనిరవినటీ కోఠి ముఖ్య అతిధిగా పాల్గొని హ్యాపినేస్ సైన్స్ గురించి వివరించారు. సంతోషంగా ఉండాలి అంటే పాజిటీవ్ ఎమోషన్సతో ఉండాలని, ప్రొడక్టివ్ ఎంగేజ్మెంట్ మంచి మానవ సంబంధాలు కలిగి ఉండాలని, తాత్కాలిక ఆనందలా జోలికి వెళ్లకుండా జీవిత విజయాల వైపు కృషి చేసినప్పుడే ఆనందం ఉంటుందని తెలిపారు. గతంలో, భవిష్యత్తులో, జీవించ కుండా వర్ధమానంలో జీవించాలని సూచించారు. చిన్న చిన్న సమాజిక కార్యక్రమాలు చేపట్టడం వలన మనిషిలో మానవత్వంతో పాటు ఆరోగ్యాన్ని ఇస్తుందని గుర్తు చేశారు. అడ్వాన్స్ సైకలాజికల్ సర్వీసెస్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా గ్రేటర్ హైదరాబాద్ గౌరవ అధ్యక్షుడు, అనురాగ్ యూనివర్సిటీ అడ్మిషన్స్ డైరెక్టర్ డాక్టర్ మహిపతీ శ్రీనివాస్ రావు మాట్లాడుతూ 2225 మానసిక శాస్త్రంలో జరిగిన పరిశోధనలో తేలిన అంశాలను గురించి విద్యార్థులకు వివరించారు. ఆనందంగా ఉన్నవారు చదువులో, ఉద్యోగాలలలో రాణించగలరని తెలిపారు. ఆనందంగా ఉండే వారు క్రీయా శీలకంగా ఆలోచిస్తా రని, సంతోషంగా ఉన్నావారు జీవితంలో విజయాలు సొంతం చేసుకుంటారని, స్నేహితులు సహితం ఉంటారని, శారీరకంగా మానసింగా ఆనందగా ఉండడంతో ఎక్కువ కాలం జీవిస్తారని తెలిపారు. ఆనందంగా ఉన్న వారు అనారోగ్యాల నుండి తొందరగా కోలుకుంటారని అన్నారు. ఫార్మసీ డీన్ డాక్టర్ వసుధ బక్షీ మాట్లాడుతూ శారీరక వ్యాయం మానసిక వ్యాయమంతో ఆనందాని పొందవచ్చునని తెలిపారు. ఈ కార్యక్రమంలో సదస్సు కో ఆర్డినేటర్లు కృష్ణ ప్రసాద్, సునంద్, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.



కీసర పోలీస్ స్టేషన్‌కు తిసుకువచ్చిన
మహిళలను పరామర్శిస్తున్న భాజాపా నేతలు.

హోలీ సంబరాల్లో భాగంగా చెంగిచెర్లలో మహిళలపై కొంతమంది దుండగులు దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలని వారికి మద్దతుగా మహిళా మోర్చా అధ్యక్షురాలు శిల్పారెడ్డి నిరసన దీక్ష నిర్వహించగా వారిని పోలీసులు అరెస్టు చేసి కీసర పోలీస్ స్టేషన్‌కు తీసుకువచ్చారు. వారిని పరామర్శించడానికి భాగ్యనగర ఎంపీ అభ్యర్థి మాధవిలత, మాజీ ఎమ్మెల్సీ రామచంద్ర రావు, మేడ్చల్ ఎమ్మెల్యే కంటెస్టెంట్,ఎంపీపీ ఏనుగు సుదర్శన్ రెడ్డి, జిల్లా అధ్యక్షులు విక్రం రెడ్డి, చీర్యాల్ మాజీ ఉపసర్పంచ్ జిల్లాల తిరుమలరెడ్డి, కీసర భాజాపా గ్రామశాఖ అధ్యక్షులు బండారు శ్రీనివాస్‌రెడ్డిల తో పాటు తదితరులు తరలివ చ్చారు.... కీసర,మేజర్‌న్యూస్ ః

# భాజపాలో చేరిన కాంగ్రెస్ నేతలు



కీసర,మేజర్ న్యూస్:గత అసెంబ్లీ ఎన్నికల్లో భాజపా నుండి కాంగ్రెస్‌లో చేరిన గోధుమకుంట యువకులు తిరిగి భాజపాలో చేరారు. మండల భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు దేశం మల్లేష్ గౌడ్ అధ్యక్షతన గోధుమకుంట గ్రామంలోని కాంగ్రెస్ పార్టీకి చెందిన నాయకులు, కార్యకర్తలకు బిజెపి జిల్లా అధ్యక్షులు పట్నోళ్ల విక్రం రెడ్డి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. చేరిన వారిలో సామల ప్రేమ్ నాథ్ రెడ్డి, సంతోష్ రెడ్డి, చీర పాపయ్య, ఎన్.ఎన్.రావు, రాము, భరత్ రెడ్డి, ముత్యం రెడ్డి, కొండల్ రెడ్డి, సురేందర్ రెడ్డి, నందు, సుశాంత్ తదితరులు ఉన్నారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి జిల్లాల తిరుమలరెడ్డి, వెంకట్ రెడ్డి, అశోక్ ముదిరాజ్, బోడ శ్రీనివాస్ రావ్, నగేష్, మెట్టు కృష్ణ, అయిలయ్య, కొలిచెలిమి కృష్ణ, పుట్ట సహదేవ్ గౌడ్, చినంగిని సుధాకర్, దొబ్బల శ్రీశైలం, కొల్యూరి నగేష్, వంగేటి బాపిరెడ్డి, కోల బాల్ రాజ్ యాదవ్, కందికొండ చంద్రశేఖర్ గౌడ్, సత్యనారాయణ, దోర్నాల ఆంజనేయులు, దుర్గేష్, మహేందర్, పవన్ గౌడ్, శ్రీనివాస్ రెడ్డి, నర్సింహ్మా చారి, బాలేష్, హరిప్రసాద్ రెడ్డి, నారాయణ రెడ్డి, విజయ్, హరీష్ రెడ్డి. తదితరులు పాల్గొన్నారు.



# అంత్యక్రియలకు ఆర్ధిక సహాయం

## కేఎస్ఆర్ ట్రస్ట్ చైర్మన్ శరత్ కుమార్ రెడ్డి



ఆర్ధిక సహాయం అందిస్తున్న శరత్ కుమార్ రెడ్డి.

కుల్కచర్ల రూరల్,మేజర్ న్యూస్ (మార్చి 26)ః నిరుపేద కుటుంబాలకు అండగా ఉంటామని కేఎస్ఆర్ ట్రస్ట్ చైర్మన్ శరత్ కుమార్ రెడ్డి అన్నారు. మంగళవారం మండల పరిధిలోని ముజాహిద్ పూర్ గ్రామంలో నిరుపేద కుటుంబానికి చెందిన బంటు సుక్కమ్మ అనారోగ్యంతో మరణించడంతో స్థానిక నాయకుల ద్వారా విషయాలు తెలుసుకున్న శరత్ కుమార్ రెడ్డి బాధిత కుటుంబాల పరామర్శించి అంత్యక్రియ నిమిత్తం 5వేల రూపాయల ఆర్ధిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో పోమాల నరేష్, చాపల శ్రీనివాస్, తన్యం శివ, శ్రీకాంత్, వెంకటేష్, కృష్ణ, నర్సింలు, నవీన్, శివకుమార్, రాము, శివ తదితరులు పాల్గొన్నారు.

# కీసరలో ఘనంగా కురు మారియమ్మకు బోనాలు



కీసరలో బోనాలతో ఊరేగింపుగా వెళ్తున్న మహిళలు



కీసర,మేజర్ న్యూస్, (మార్చి, 26): తమిళుల ఆరాధ్య దైవమైన కురు మారియమ్మ అమ్మవారి బోనాల పండుగను కీసర మండల కేంద్రంలో వైభవోపేతంగా నిర్వ హించారు. కీసరగుట్ట రోడ్డులో వెలసిన అమ్మవారి దేవాలయం వద్ద మూడు రోజులుగా జరుగుతున్న ఉత్సవాలు మంగళవారం ముగిశాయి. చివరిరోజు అమ్మవారికి బోనాలు సమర్పించి, మొక్కులు తీర్చుకున్నారు. కీసర గ్రామం నుంచి శివసత్తుల పూనకాలు, డప్పు చప్పుళ్లు నడుమ మహిళలు బోనాలతో ఊరేగింపు నిర్వహించారు. అనంతరం అమ్మవారికి నైవేద్యం సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. అనంతరం దేవాలయం వద్ద దాత రాయల శ్రావణ్ కుమార్ గుప్తా సహకారంతో అన్నప్రసాద వితరణ నిర్వహించారు. కార్యక్రమంలో అన్నదాత శ్రావణ్ కుమార్ గుప్తా, కీసర మాజీ ఉప సర్పంచ్ రమేష్ గుప్తా, ఆలయ పూజారి అశోక్, ఘట్కేసర్ ఎంపీపీ ఏనుగు సుదర్శన్ రెడ్డి, నల్ల వెంకటరెడ్డి , బోగారం ఎంపీటీసీ వెంకటరెడ్డి, కీసర మాజీ సర్పంచ్ నాయకపు మాధురి వెంకటేష్, మాజీ ఎంపిటిసిలు రమేష్ గుప్తా, జంగయ్య యాదవ్, వైస్ ఎంపీపీ సత్తిరెడ్డి, శీలం మల్లేష్, విజయ్ రెడ్డి పాల్గొన్నారు.





# ఏయూలో ఐటీ నియామకాలు



ఘట్కేసర్, మేజర్ న్యూస్(మార్చి, 26):
ఘట్కేసర్ మండలం వెంకటాపూర్లోని అనురాగ్ యూనివర్సిటీలో సీఎస్ఇ విభాగం ఆధ్వరంలో ఇంజనీరింగ్ ప్రథమ, ద్వితీయ సంవత్సరం విద్యార్థులకు సోమవారం ఐటీ నియామకాలు, కార్పోరేట్ దృక్ప థం అనే అంశంపై ప్యానెల్ డిస్కర్షన్ నిర్వ హించారు. విద్యార్థులకు ఉద్యోగ అవకా శాలను మెరుగుపర్చుకోవడానికి కావా ల్సిన నైపుణ్యతల గురించి అవగాహన పెంపొందించడానికి ఈకార్యక్రమం నిర్వ హిస్తున్నట్లు యూనివర్సిటీ డీన్ ప్రొఫెసర్ జి. విష్ణుమూర్తి తెలిపారు. ఈకార్యక్రమంలో ఎస్ఆర్ఆర్డి ఫౌండర్ వి. పవన్ కుమార్, టిఎజి స్కానియన్ సదర్ ల్యా ండ్ డాక్టర్ లక్ష్మణ్ కుమార్, టిఎఓ డిజిటల్ అసోసియేట్ డైరెక్టర్ లావణ్య వల్లూరి, ఇవోక్ టెక్నాలజీ అసోసియేట్ డైరెక్టర్ జితేంద్ర పాల్గొని ఉద్యోగ నియామకాల లో కార్పోరేట్ దృక్పథం ఎలా ఉంటుంది, విద్యార్థులు ఆధునిక సాంకేతిక విప్లవానికి అనుగుణంగా తమ నైపుణ్యాన్ని మెరుగు పర్చుకోవాలనే అంశాలపై విలువైన సూచనలు అందించారు. ఈకార్యక్రమంలో డీన్ వి. విజయ్కుమార్, సమన్వయకర్త ఎన్.శంకర్, అధ్యాపకులు రాజశేఖర్‌రెడ్డి, సంధ్యారాణి, 200 మంది విద్యార్థులు పాల్గొన్నారు.

# త్రాగునీటి ఎద్దడి లేకుండా చర్యలు తీసుకోవాలి

- జిల్లాలలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలి
- జిల్లా అధికారులను ఆదేశించిన ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి




వీడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడుతున్న ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి

వికారాబాద్‌జిల్లా ప్రతినిది, మేజర్ న్యూస్ (మార్చి 26): గ్రామాలు, పట్టణాల్లో త్రాగునీటి ఎద్దడి లేకుండా చర్యలు తీసుకోవాలని, జిల్లాలలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి అన్నారు. మంగళవారం హైద్రాబాద్ నుండి అన్ని జిల్లాల కలెక్టర్లతో గ్రామాలు, పట్టణాల్లో త్రాగునీటి సరఫరా, ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాటు, సిఎంఆర్ లక్ష్యాలపై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. కలెక్టరేట్ ఎన్.ఐ.సి వీడియో కాన్ఫరెన్స్ హాలు నుండి అదనపు కలెక్టర్లు స్థానిక సంస్థలు రాహుల్ శర్మ, రెవెన్యూ లింగ్యా నాయక్, సంబంధిత అధికారులతో కలిసి జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి పాల్గొన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ అనంతరం సంబంధిత అధికారులతో కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించి జిల్లాలో నాలుగు పురపాలక సంఘాలు, (565) గ్రామ పంచాయితీల్లో త్రాగు నీటి ఎద్దడి నివారణకు ప్రత్యేక కార్యచరణ ప్రకారము చర్యలు తీసుకోవాలన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు కోసం వెంటనే చర్యలు తీసుకోవాలని, ఐకెపి ఆధ్వర్యంలో మొత్తం (122) కేంద్రాలు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. అట్టి కేంద్రాలలో అన్ని సౌకర్యాలు ప్యాడి క్లీనర్, టార్పులిన్స్, గన్నిబ్యాగులు అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని, కస్టం మిల్లింగ్ రైస్ (సిఎంఆర్) లక్ష్యాలను వెంటనే పూర్తి చేయాలన్నారు. ఈ సమావేశంలో డిఎస్ఓ రాజేశ్వర్, డి ఏం సుగుణ బాయి, అడిషనల్ డిఆర్‌డిఏ సరోజ, మిషన్ బగీరథ బాబు శ్రీనివాష్, చెల్మా రెడ్డి, డిపిఓ జయసుధ సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.




## సీఎం రేవంత్‌రెడ్డిని కలిసి కృతజ్ఞతలు తెలిపిన బొర్రా జ్ఞానేశ్వర్ ముదిరాజ్



సీఎం రేవంత్‌రెడ్డిని కలిసిన బొర్రా జ్ఞానేశ్వర్ ముదిరాజ్

గండిపేట్, మేజర్‌న్యూస్ (మార్చి 26) : రంగారెడ్డి జిల్లా చేవెళ్ల పార్లమెంట్ విస్తృత స్థాయి సమావేశం జూబ్లీహిల్స్ ఎంపీ కార్యాలయంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాజేంద్రనగర్ నియోజకవర్గం నుంచి ఏ బ్లాక్, బ్లీక్, డివిజన్ అధ్యక్షులతో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, తెలంగాణ రాష్ట్ర పాడి పరిశ్రమ అభివృద్ధి సంస్థ కో ఆపరేటివ్ ఫెడరేషన్ చైర్మెన్ బొర్రా జ్ఞానేశ్వర్ ముదిరాజ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా బొర్రా జ్ఞానేశ్వర్ ముదిరాజ్ మాట్లాడుతూ.. పార్టీ బలోపేతానికి శ్రమిస్తున్న ప్రతి ఒక్కరికి పార్టీలో తప్పకుండా గుర్తింపు ఉంటుందన్నారు. తనపై నమ్మకంతో బాధ్యతలు అప్పగించిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని మర్యాద పూర్వకంగా కృతజ్ఞతలు తెలిపారు.

### నాగర్ కర్నూల్ కాంగ్రెస్ పార్టీ

# ఎంపీ అభ్యర్థి మల్లు రవి గెలుపు ఖాయం

**జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ డైరెక్టర్ వస్పుల జంగయ్య**



ఆమనగల్లు, మేజర్ న్యూస్ (మార్చి 26 )నాగర్ కర్నూల్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్తి టిపిసిసి ఉపాధ్యక్షుడు మాజీ ఎంపీ మల్లు రవి గెలుపు ఖాయమని కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ నాయకుడు, జిల్లా గ్రంధాల సంస్థ మాజీ డైరెక్టర్ వస్పు ల జంగయ్య అన్నారు. కొంతమంది పని కట్టుకొని మల్లురవిని విమర్శించడం తగదన్నారు. మల్లు రవి మాల సామాజిక వర్గానికి చెందిన వాడని కొంతమంది పని కట్టుకొని విమర్శిస్తున్నారని మాజీ మంత్రి కోనేరు రంగారావు మాదిగ సామాజిక వర్గానికి చెందిన వారని ఆయన కూతురునే మల్లురవికిచ్చి వివాహం జరిపించారని జంగయ్య గుర్తు చేశారు. ఇలాంటి చౌకబారు మాటలను ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరన్నారు. నాగర్ కర్నూల్ అభివృాఎద్ధి మల్లు రవి ఎజెండా అని ప్రతి కాంగ్రెస్ పార్టీ కార్యకర్త నాయకులు ఆయన గెలువుకు అహర్నిశలు కృాఎషి చేసి గెలిపించుకోవాలన్నారు. నాగర్ కర్నూల్ ఎంపీ అభ్యర్థిగా కాంగ్రెస్ పార్టీ అధిష్టానం మల్లు రవి పేరును ప్రకటించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ నాయకురాలు సోనియా గాంధీ, ఎఐసిసి నాయకులు రాహుల్ గాంధీ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి లకు కృాఎతజ్ఞతలు తెలిపారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లో నాలుగు గ్యారెంటీ పథకాలను అమలు చేయడం జరిగిందన్నారు. అదే విధంగా ఎన్నికల కోడ్ అనంతరం మహిళలకు మహాలక్ష్మి ద్వారా రూ.2500 ఆర్థిక సహాయం పంపిణీకి చర్యలు తీసుకుంటున్నట్లు ఆయన తెలిపారు. గత పది సంవత్సరాల్లో ప్రజలందరూ దొరల పరిపాలనలో అష్టకష్టలుపడ్డారన్నారు. ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రజా రంజక పాలన అందిస్తున్నామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజా పాలనకు శ్రీకారం చుట్టి ప్రగతి భవన్ కంచెలను బద్దలు కొట్టి ప్రజాప్రాలకు ఇక్కడి నుంచే శ్రీకారం చుట్టారు. అనంతరం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు అప్పం శ్రీను, వర్కాల శ్రీను, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రేవంత్‌రెడ్డిని కలిసిన చేవెళ్ల మాజీ సర్పంచ్




చేవెళ్ల, మేజర్‌న్యూస్(మార్చి 26) : సీఎం క్యాంపు కార్యాలయంలో చేవెళ్ల పార్లమెంట్ ముఖ్యకార్యకర్తల విస్తృత స్థాయి సమావేశం సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డిని చేవెళ్ల మాజీ సర్పంచ్ దంపతులు బండారు శైలజాఆగిరెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈసమావేశంలో చేవెళ్ల ఎంపీ రంజిత్‌రెడ్డి, పరిగి ఎమ్మెల్యే రాంమోహన్‌రెడ్డి, జిల్లా అధ్యక్షులు చల్లా నర్సింహారెడ్డి ఉన్నారు.

## వేసవిలో తాగు నీటి ఎద్దటి రానీవ్వోద్దు

- గ్రామాలు,మున్సిపాలిటీల్లో రిపేర్‌లో ఉన్న బోర్ మోటార్స్,హ్యాండ్ పంపులను రిపేర్ చేయించాలి
- టెలికాన్ఫరెన్సులో జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి ఆదేశం



వికారాబాద్ జిల్లా ప్రతినిధి,మేజర్ న్యూస్(మార్చి 26): రానున్న వేసవిని దృష్టిలో ఉంచుకొని ప్రతి మున్సిపాలిటీ పరిధిలో మరియు గ్రామ పంచాయతీ పరిధిలలో బోర్ వేల్స్, హ్యాండ్ పంప్‌లు వర్కింగ్ కండీషన్‌లో ఉండేటట్లు చూడాలని జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి సంబంధిత అధికారులను ఆదేశించారు.మంగళ వారం సాయంత్రం ఆయన మిషన్ బగీరథ, ఇఇ, అధికారులు, ఏఇలు ఏంపిడిఓలు, ఏంపిఓలతో టెలికాన్ఫరెన్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... పంచాయతి సెక్రెటరిలకు గైడ్ చేయాలి, మంజూరు అయిన వర్క్స్ అన్ని పూర్తి చేయాలన్నారు. మున్సిపాలిటి మరియు గ్రామ పంచాయతి పరిధిలో త్రాగునీటికి సంబంధించిన పనులన్నింటిని ఏప్రిల్ 5 వరకు పూర్తి చేయాలని, ఎన్ని పనులకు మంజూరు అయినవి, ఎన్ని గ్రౌండ్ అయినవి, ఇంకా ఎన్ని పనులు చేయాల్సి ఉన్నవి, వాటిపై దృష్టి పెట్టి పూర్తి చేయాలన్నారు. గ్రామాలలో ప్రతి ఇంటికి మిషన్ బగీరథ నీటి సరపరా అయ్యేవిదంగా చూడాలన్నారు. బోర్‌లు, చేతి పంపులు రిపేరు ఉంటె వెంటనే రిపేరు అయి ఉండాలన్నారు.ఈ సందర్భంగా మండలాల వారిగా వివరాలు అడిగి తెలుసుకున్నారు.ఈ టెలి కాన్ఫరెన్సు లో డిపి ఓ జయసుధ, మిషన్ బగీరథ ,సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## నిరుపేద కుటుంబాలకు అండగా ఉంటాం

### డిసిసి ఉపాధ్యక్షుడు భీంరెడ్డి



ఆర్థిక సహాయం అందిస్తున్న భీంరెడ్డి.

కుల్కచర్ల రూరల్,మేజర్ న్యూస్ (మార్చి 26):నిరుపేద కుటుంబాలకు అండగా ఉంటామని డిసిసి అధ్యక్షుడు బోలుసాని భీంరెడ్డి అన్నారు. మంగళవారం కుల్కచర్ల మండల కేంద్రంలోని శివాని రామయ్య అనారోగ్యంతో మరణించడంతో విషయం తెలుసుకున్న డిసిసి ఉపాధ్యక్షులు బొలుసాని భీంరెడ్డి బాధిత కుటుంబాన్ని పరామర్శించి అందుకే నిమిత్తం 5వేల రూపాయల ఆర్థిక సహాయం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఆపదలో ఉన్న వారిని ఆదుకునేందుకు ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటామన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ జోగు వెంకటయ్య గౌడ్, ఎంపీటీసీ ఆనందం, రామచంద్రయ్య, ఎల్లయ్య, నరసింహులు, వినోద్, నర్సింలు వెంకటయ్య, ఎల్లయ్య, వెంకటయ్య, లక్ష్మయ్య వెంకటయ్య, పెద్ద నరసింహులు, మొగులయ్య, లక్ష్మయ్య, చంద్రయ్య, భాను, మురళి తదితరులు ఉన్నారు.

### పార్లమెంట్ ఎన్నికల విధులు నిర్వహించే అధికారులకు

## మొదటి దశ ర్యాండమైజేషన్ పూర్తి

### జిల్లా కలెకర్ సి.నారాయణ రెడ్డి



మాట్లాడుతున్న కలెక్టర్ నారాయణ రెడ్డి.

వికారాబాద్ జిల్లా ప్రతినిధి,మేజర్‌న్యూస్(మార్చి26):జిల్లాలో జరిగే సాధారణ లోకసభ ఎన్నికలకు సంబంధించి పోలింగ్ విధులు నిర్వహించే పిఓ, ఎపిఓ, ఓపిఓల విధుల కేటాయింపునకు మొదటి దశ ర్యాండమైజేషన్ ప్రక్రియ నిర్వహించినట్లు జిల్లా ఎన్నికల అధికారి జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి తెలిపారు.మంగళవారం ఐడిఓసిఎన్ఐసి వీడియో కాన్ఫరెన్సు హాలు నందు ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు నియోజకవర్గాలకు సిబ్బంది కేటాయింపునకు ఆన్లైన్ ద్వారా మొదటి విడత ర్యాండమైజేషన్ పూర్తి చేసినట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... జిల్లాలో నాలుగు నియోజకవర్గాలు కోడంగల్, పరిగి, తాండూర్, వికారాబాద్ నియోజకవర్గాల కు పిఓ,ఏపి.ఓ, ఓపి.ఓ పోలింగ్ సిబ్బందిని మొదటి దశ ర్యాండ్ మైజషన్ ద్వారా విధులు కేటాయించినట్లు తెలిపారు.ప్రక్రియ పూర్తి చేసి స్క్రీన్ ద్వారా చూపించారు. మొదటి ర్యాండమైజేషన్ ప్రక్రియ తదుపరి మాస్టర్ ట్రైనర్స్ పిఓ, ఏపిఓ లకు శిక్షణ తరగతులు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు రాహుల్ శర్మ, లింగ్యా నాయక్ , ఎన్నికల సెక్షన్ సుఫరిండెంట్ శ్రీనివాస్, ఈ.డి.ఎం మహమ్మద్ సంబంధిత అధికారులు , తదితరులు పాల్గొన్నారు.

# బిల్డర్ ఆనందం కోసం ప్రభుత్వ భూమి అప్పగింత...

**- రెవిన్యూ అధికారుల జాడేది - సర్వేయర్ మాయాజాలంతో మాయ - సర్వే నెంబర్ 135,146,128 ప్రభుత్వ స్థలం ఎక్కడ**









మణికొండ, మేజర్ న్యూస్ (మార్చి 26): మనికొండ మున్సిపల్ పుప్పాలగూడ సర్వే నెంబర్ 128,129,130,146,135,149,148,145,147 సర్వే నెంబర్‌లలో పద్దెనిమిది ఎకరాల స్థలం బిల్డర్ కి డెవలప్‌మెంట్‌కి ఇవ్వగా ప్రక్కనే ఉన్న ప్రభుత్వ భూమి సర్వే 135,146,128ని కలుపుకొని పుప్పాలగూడలో నిర్మాణం చేస్తున్నారు. గత ప్రభుత్వ పెద్దల మెప్పుకోసం రెవెన్యూశాఖ అధికారులకు అప్పగించారు. మణికొండ మున్సిపల్‌లో ప్రధాన రహదారిలో చుట్టూ రే కుల ప్రహరీ నిర్మాణం చేస్తున్నారు. అక్కడనుండి ప్రవహిస్తున్న నెక్నాంపూర్ చెరువు నాలాని కూడా వదలకుండా పనిలో పనిగా ఇందులో కలుపుకున్నా కూడా ఇరేగేషన్ అధికారులు పట్టించుకున్న పాపాన పోలే. మండల్ రెవెన్యూశాఖ అధికారులు సర్వే పేరుతో కాలయాపన చేస్తూ మండల సర్వేయర్‌కి అప్పగించారు. సదరు బిల్డర్ సర్వేయర్‌ని ఆనంద పర్చాడు. ఇంకేముంది వారికే అనుకూలంగా స్పందించడంతో స్థానికులు మండిపడుతున్నారు. ఎడి సర్వే చేసి నిజ నిర్ధారణ చేయాలని అన్నారు. సదరు బిల్డర్ ఎలా నిర్మాణం చేస్తున్నారు వారికి పర్మిషన్ ఎక్కడ వచ్చింది లోకల్ బాడి ఏమి చేస్తుంది. హెచ్ఎమ్‌డిఏ అధికారులు ఏమి చేస్తున్నారు. సెంట్రల్ ఇన్వొర్‌మెంట్ అధికారులు ఎక్కడ నిర్మాణం చేస్తున్న బిల్డర్ పని అడ్డుకునే నాథుడే కరువు అవ్వడంతో సద రు బిల్డర్ నిర్మాణాల కోసం కాంక్రీట్ మిషన్లు ఎలాంటి అనుమతులు తీసుకొకుండా ఇక్కడ ఏర్పాటు చేశారు. మరో ట్విస్టు నిర్మాణం కోసం హెచ్ఎమ్‌డిఏ లో ఫైల్ పెండింగ్‌లో ఉన్న పనులు మాత్రం జోరుగా నడుస్తున్న ఏ అధికారి అడ్డుకోకపోవడం విడ్డూరం. నిత్యం వేల మంది నడిచే రోడ్డు పక్కన కాంక్రీట్ మిషన్‌తో దుమ్ము, దూళీతో చెలరేగేందుకు సన్నాహాలు జరుగుతున్నా కానరాని రెవిన్యూ అదికారులు ఎరవి వాటా వారికే . అందుకే పద్దెనిమిది ఎకరాల్లో పద్దెనిమిది ఫ్లోర్లు నిర్మాణాలు చేసేందుకు సన్మాహాలు జరుగుతున్నా హెచ్ఎమ్‌డిఏ, రెవిన్యూ, ఇరిగేషన్ అధికారులు ఎవరికి, వారే యమునా తీరే అన్నట్లు పరిస్థితి నెలకొంది. ఇదే అదును భావించి బిల్డర్స్ ఇరిగేషన్ నాలా బఫర్ జోన్‌లో ఎంత దూరం వరకు నిర్మాణం చేయకూడదో గుర్తించి హద్దులు ఏర్పాటు చేయాలి. కాంక్రీట్ మిషన్ తొలగించి అందులో ఉన్న ప్రభుత్వ భూమిని గుర్తించి ప్రభుత్వ భూమిని కాపాడాలని నిర్మాణం అను మతులు మంజూరు కాక ముందే భారీ సెల్లార్లు తీ సి న వా రి ని అడ్డుకోవాలని స్థానికులు కొరు తున్నారు.



# గుడిని మింగుతాం గుడిలో లింగాన్నీ... మింగుతాం

**-ఆలయాన్ని ద్వంసం చేసిన రియల్‌ఎస్టేట్ దుండగులు -పట్టించుకోని దేవాదాయ ధర్మాదాయ శాఖ, పోలీసు అధికారులు**

**-సంగమేశ్వర గుడిని కూల్చిన వారిపై కేసు నమోదు చెయ్యాలి -శంషాబాద్ బీజేపీ, ఆర్ఎస్ఎస్ కార్యకర్తల డిమాండ్**





శంషాబాద్, మేజర్ న్యూస్ (మార్చ్ 26) : గుడిని మింగుతాం అవసరమైతే గుడిలో లింగాన్ని మింగుతామనే చందగా శంషాబాద్ మున్సిపల్ పరిధిలోని రాళ్లగూడలో గ్రామంలో చోటుచే సుకుంది. ఆదాయం వున్న చోట గ్రద్దలా వాలిపోయే దేవాదాయ శాఖ అధికారులు ఆదాయం లేని ఆలయాలపై చిన్న చూడడడంపై ఆలయాలను కూల్చి ద్వసం చేస్తుంటే స్పందించక పోవడంపై దేవాదాయం శాఖ అధికారులపై శంషాబాద్ మున్సిపాలిటీ భారతీయ జనతాపార్టీ నాయకులు కార్యకర్తలు తీవ్రంగా ఆగ్రహం వ్యక్తం చేశారు. శఃషాబాద్ మున్సిపల్ పరిధిలోని రాళ్లగూడ గ్రామంలో 14వ వార్డుకు చెందిన బాలాజి నగర్ కాలనీకి ఆనుకుని సహజ సిద్దంగా వున్న రాళ్లపై సర్వేనంబరు 626బై1లో ఎంతో పురాతన దేవాలయమైన సంగమేశ్వర దేవాలయాన్ని కొందరు దుండగులు, రియలెస్టేట్ వ్యాపారులు... స్థానాకంగ వున్న కొందరు రాజకియ నాయకులతోపాటు స్థానికంగా కొందరు పెద్దమనుషులకు ఆశ చూపి రాత్రికి రాత్రే ఆ ఆలయాన్ని కూల్చేసి ద్వసం చేశారు. ఈ విషయం బయటికి పొక్కడంతో స్థానికుల నుండి వ్యతిరేకత రాకుండ ప్రక్కనే కొంత స్థలంలో చిన్న గుడిని నిర్మంచారు. విషయం తెలుసుకున్న స్తానిక బీజేపీ, ఆర్ఎస్ఎస్ నాయకులు పలుమార్లు ఆందోళన చేసినా ఇప్పటికి దేవాదాయ శాఖ అధికారులు స్పందించక, పట్టించుకోక పోవడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. గుని కూల్చేసి దుండగులపై చట్టరీత్యా కఠిక చర్యలు చేపట్టాలని డిమాండ్ చే శారు. ఈ సందర్భంగా శంషాబాద్ మున్సిపల్ బీజేపీ బీసీ మోర్చా అధ్యక్షులు జితేందర్ మాట్లాడుతు... కొందరు బడా వ్యాపార వేత్తలు రాత్రికి రాత్రే గుడిని కూల్చేసిన విషయం తెలుసుకుని దేవాదాయ అధి కారులకు, పోలీ సులకు ఫిర్యాదు చేశాము కానీ ఇప్పటి వరకు స్పందించక పోవడమే కాకుండ





ఎలాంటి చర్యలు తీసుకోక పోవడంపై మండి పడ్డారు పెద్దెత్తున ఆందోళన చేపడుతామని హెచ్చరించారు. కిసాన్‌మోర్చ అధ్యక్షులు మహిపాల్‌రెడ్డి మాట్లాడుతు... ఆదాయాన్ని గ్రద్దలా మింగేసే దేవాదాయ శాఖ వారు ఇలా హిందూ దేవాలయాలను కూలిస్తే మాత్రం పట్టించుకోక పవడం సిగ్గుచేటన్నారు. దేవాలయం నుండి వచ్చిన ఆదాయాన్ని జీతాల రూపంలో తీసుకోవడం తప్ప ఆలయాన్ని కాపాడే ఆలోచన ఇంతైనా లేదన్నారు. ఇప్పటికైనా దుండగులపై చర్యలు చేపట్టకపోతే త్వరలో మా కార్యాచరణ చేపడతామని హెచ్చరించారు.

## వేసవి కాలంలో మూగజీవాలకు దాహం తీర్చండి

**- చింతపట్లలో సిపిఎం పార్టీ బృందం పర్యటన**

**- పునర్ నిర్మాణంలో ఉన్న నీటి తొట్లను ఉపయోగించుకోవాలి**

**- సిపిఎం పార్టీ మండల కమిటీ సభ్యుడు పిరాటి వెంకటయ్య**



యాచారం మేజర్ న్యూస్ (మార్చి 26): మండల పరిధిలో చింతపట్ల లో సిపిఎం పార్టీ గ్రామ శాఖ ఆధ్వర్యంలో మూగజీవాలకు దాహం తీర్చాలని వీధి వీధినా పర్యటించారు. మంగళవారం అనంతరం పి వెంకటయ్య మాట్లాడుతూ.. వేసవికాలం తీవ్రంగా ఉండడంతో మూగజీవాలకు త్రాగడానికి నీర లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నాయని గ్రామంలో సిపిఎం బృాఎందం పర్యటించి రైతుల అడిగి తెలుసుకున్నారు. గతంలో నిర్మించినటువంటి నీటి తొట్లను ఉపయోగించుకోవాలని మూగజీవాలకు దాహం తీర్చాలని గ్రామ అధికారులను డిమాండ్ చేశారు. లేనియెడలో గ్రామ పంచాయతీ ముందు రైతులతో కలిసి ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ సభ్యులు సిహెచ్ సత్యం. మచ్చ జంగయ్య. మస్కె గణేష్. అచ్చన్న రమేష్ పాల్గొన్నారు.

## మాలగూడలో బైకును ఢీకొట్టిన టిప్పర్

**- లోకేష్ అనే బాలుడు మృతి - మరొకరికి గాయాలు.. ఆసుపత్రికి తరలింపు**

**- ఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు**



యాచారం మేజర్ న్యూస్ ( మార్చి 26) బైక్ పై వెళ్తున్నా ఇద్దరూ రోడ్డు ప్రమాదానికి గురై ఒకరు మరణించగా ఇంకొకరు గాయపడిన సంఘటన మంగళవారం చోటు చేసుకుంది. రంగారెడ్డి జిల్లా మేడిపల్లి హైదరాబాద్ గ్రీన్ ఫార్మసిటీ పోలీసులు తెలిపిన వివరాల మేరకు కందుకూరు మండల పరిధిలోని మాలగూడ గ్రామానికి చెందిన వలవోతు నందిని (19) విద్యార్థిని కాగా అదే గ్రామానికి చెందిన మంత్రి లోకేష్ (15) బైకు (ఫ్యాషన్ ప్లస్) టీఎస్ 07జిడబ్ల్యు7190 మాలగూడ నుంచి ఆకుల మైలారం వైపు వెళ్తున్నారు. ఇంతలోనే వారు ఆకుల మైలారం చేరుకోవడంతో ఓ డ్రైవర్ నిర్లక్ష్యంగా టిప్పర్ (టిఎస్ 07యుఈ 9506) ను నడువుతూ బైకును ఢీకొట్టాడు. దీంతో బైక్ పై వెళ్తున్న మంత్రి లోకేష్ కు తీవ్ర రక్తస్రవమై అక్కడికక్కడే మృాఎతి చెందగా గాయపడిన నందిని చికిత్స నిమిత్తం సమీప ఆసుపత్రికి తరలించినట్లు పేర్కొన్నారు

## నిజాం కళాశాల గ్రౌండ్‌లో పోస్టల్ బ్యాలెట్ కేంద్రల ఏర్పాటు-జిల్లా కలెక్టరు అనుదీప్ దురిశెట్టి



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః హైద రాబాద్,సికింద్రాబాద్ పార్లమెంట్ అసెంబ్లీ సెగ్మెంట్ల ఇతర పార్లమెంటరీ నియోజకవర్గాలకు చెందిన ఎలక్షన్ డ్యూటీలో ఉన్న ఉద్యోగులకోసం నిజాం కళాశాల గ్రౌండ్‌లో పోస్టల్ బ్యాలెట్‌ను మే,7,8,9,10వ తేదిలో ఏర్పాటు చేశామని, ఈ అవకాశాన్ని పూర్తిగా సద్వినియోగం చేసుకోవాలని హైదరాబాద్ జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తెలిపారు. రాబోవు పార్లమెంట్ ఎన్నికల్లో ఎన్నికల డ్యూటీలో ఉన్న ఉద్యోగులు తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకుగా బషీర్‌బాగ్‌లోని నిజాం కళాశాల గ్రౌండ్‌లో డ్యూటీలో ఉన్న ఉద్యోగులకోసం పోస్టల్ బ్యాలెట్ కేంద్రాలను ఏర్పాటు చేయనున్నట్లు హైదరాబాద్ రిటర్నింగ్ అధికారి,జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. మంగళవారం నిజాం కళాశాల గ్రౌండ్‌ను ఆయన సికింద్రాబాద్ రిటర్నింగ్ అధికారి హేమంత్ కేశవ్ పాటిల్‌తోకల్సి పరిశీలించారు. పోస్టల్ బ్యాలెట్ పేపర్లను ఇచ్చేందుకు నిజాం కళాశాల గ్రౌండ్‌లో పోస్టల్ బ్యాలెట్‌ను మే,7,8,9,10వ తేదిల్లో,మే,11,12వ తేదిల్లో రిసెప్షన్ సెంటర్లో,డిస్ట్రిబ్యూషన్ సెంటర్లో,ప్రత్యేకంగా సెంటర్లను ఏర్పాటు చేశామని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టరు హేమంత్ కేశవ్ పాటిల్, జిల్లా రెవెన్యూ అధికారి ఈ. వెంకటాచారి, ఆర్డీవో కె. మహిపాల్, స్పెషల్ డిప్యూటీ కలెక్టరు,నాంపల్లి మండల తహసిల్దార్ ప్రేమ్‌కుమార్,కలెక్టరేట్ సి. సెక్షన్ సూపరింటెండెంట్ ఎస్. రాములు,పోలీస్,రెవెన్యూ అధికారులు,తదితరులు పాల్గొన్నారు.